

**5 లో** అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద రాష్ట్రానికి రూ.3,635.57కోట్ల రుణాలు


RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM



**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7569677170



ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :250 | సంపాదకులు: కలిచేటి వెంకయ్య | బుధవారం 5 ఆగస్టు 2026 | పేజీలు: 8 | వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad


# ఆలస్యం చేస్తే చాలా కష్టం..

జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్.. పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!

ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు


రెండేళ్లు దాటితే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం

దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు

గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం



**న్యూఢిల్లీ:**దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2026కు మంగళ వారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టంచేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు. బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త మిగతా 2లో...



## పోటెత్తుతున్న వరద

### వేగంగా నిండుతున్న శ్రీశైలం డ్యామ్

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణమ్మకు పోటెత్తుతున్న వరద

శ్రీశైలం జలాశయంలో ఈ సాయంత్రానికి 100 టీఎంసీలకు చేరనున్న నీటి నిల్వలు

నాగార్జునసాగర్ ఇన్‌ఫ్లో 900 క్యూసెక్కులు

**సింధూరదర్శిని:**ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి కృష్ణా నది వరద ప్రవాహం పోటెత్తుతోంది. ఐదు రోజుల క్రితం ప్రవాహం ప్రారంభమైన సమయంలో 820 అడుగులుగా ఉన్న నీటిమట్టం, నిన్న సాయంత్రానికి 855.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం డ్యామ్‌లో 92.048 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఈ సాయంత్రానికి ఈ నిల్వలు 100 టీఎంసీల మార్కును దాటుతాయని ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు.

**వివిధ ప్రాజెక్టుల నీటి ప్రవాహాల వివరాలు:**

శ్రీశైలం జలాశయం: జూరాల నుంచి సోమవారం 2.21 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, రాత్రి సమయానికి శ్రీశైలానికి 1.55 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. రోజుకు లక్ష క్యూసెక్కులకు పైగా వచ్చే ఈ వరద ఉద్ధృతి మరో నాలుగైదు రోజులు కొనసాగవచ్చని శ్రీశైలం డ్యామ్ సీఈ కబీర్ బాషా తెలిపారు. మిగతా 2లో...

## జగన్ ఇంటి ముందు బోరుగడ్డ అనిల్ నిరసన

### సజ్జలపై ఆరోపణలు

తాడేపల్లిలోని జగన్ నివాసం ఎదుట బోరుగడ్డ నిరసన

సజ్జల తన అనుచరులతో కలిసి జగన్‌ను కలవకుండా అడ్డుకుంటున్నారని మండిపాటు

తాను రౌడీ షీటర్ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం



**అమరావతి, సింధూరదర్శిని:**
తాడేపల్లిలోని వైసీపీ అధినేత జగన్ నివాసం వద్ద బోరుగడ్డ అనిల్ కుమార్ తన భార్యతో కలిసి నిరసనకు దిగడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. మిగతా 2లో...

# డబుల్ ఇంజిన్ సర్కార్... ట్రిపుల్ రీజియన్ ప్రణాళిక



**అమరావతి, సింధూరదర్శిని:**
విభజన నాటి కంటే 2019-24 మధ్యన జరిగిన విధ్వంసం వల్లే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నష్టపోయిందని, ఈ సమస్యను అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ పాలన సాగిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తన జీవితంలో ఎన్నడూ పడనంత కష్టాన్ని గత రెండేళ్లల్లో పడ్డానని తెలిపారు. ఈ రెండేళ్ల కాలంలో రాష్ట్రాన్ని మొత్తంగా గాడిలో పెట్టేశామని చెప్పడంలేదన్న సీఎం... రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేలా పోయిన బ్రాండ్‌ను ఎస్టాబ్లిష్ చేశామన్నారు. ఆర్థిక వెసులుబాటు లేకున్నా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమాన్ని అందిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ వ్యయాలు.. ప్రభుత్వ భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలు ప్రజలకూ తెలియాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. మంగళ వారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా కాన్ఫరెన్స్‌లో రెండేళ్ల ఆర్థిక స్థితిగతులపై సీఎం చంద్రబాబు ప్రోగ్రెస్ రిపోర్ట్ ప్రజెంట్ చేశారు. 2019-24 మధ్య రాష్ట్రంలో వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని, ప్రజలు, అధికారులు, ఉద్యోగులు భయపడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఆ పాలనపై ప్రజల్లో వచ్చిన నిశ్శబ్ద విప్లవమే మిగతా 2లో...

శ్రమకోర్చి వ్యవస్థలను గాడిన పెడుతున్నాం

సంక్షేమం- అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తున్నాం

కేంద్రం అండ లేకుంటే కోలుకోవడం కష్టమయ్యేది

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలూ తెలుసుకోవాలి

జీవితంలో ఎన్నడూ లేనంతగా గత రెండేళ్లలో కష్టపడ్డాను

పీపీపీని వ్యతిరేకిస్తారు... భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ మాత్రం మాదంటారు

రెండేళ్ల పాలనపై సీఎం చంద్రబాబు

ప్రోగ్రెస్ రిపోర్ట్... ఆర్థిక పరిస్థితిపై ప్రజెంటేషన్

విభజన నాటి నుంచి ఏపీ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల వివరణ

విభజన-విధ్వంస నష్టాలు... ప్రభుత్వ చర్యలు... భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా ప్రజెంట్ చేసిన సీఎం

# తెలుగుజాతి గర్వించేలా అమరావతి

మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత - 2028 నాటికి నిర్మాణాలు పూర్తి


అద్భుతంగా మంత్రులు, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల నివాసాలు

జోరుగా రాజధాని రహదారుల నిర్మాణాలు

మావిగన్ ఎక్కడుందో కూడా తెలియని అజ్ఞాని జగన్

వైసీపీ అరాచకాలపై మంత్రి సవిత మండిపాటు

అమరావతిలో పనులు పరిశీలించిన మంత్రులు అనగాని, నారాయణ, సవిత



**అమరావతి, సింధూరదర్శిని:**
తెలుగు జాతి గర్వించేలా రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు నిర్మిస్తున్నారని, 2028 ఆగస్టు నాటికి మొదటి విడత నిర్మాణాలు పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత తెలిపారు. అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ ఆనాడు అమరావతి గ్రాఫిక్స్ అని తప్పుడు ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుందన్నారు. గ్రాఫిక్స్ కు, వాస్తవాలకు జగన్‌కు తేడా తెలియదా..? అని ప్రశ్నించారు. జగన్ విధ్వంసపు క్రెడిట్ ఎవ్వరికీ అక్కర్లేదని, తమ ప్రభుత్వానికి అభివృద్ధి అని స్పష్టం చేశారు. చదువు గురించి జగన్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని, స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదువుకున్న మంత్రి నారా లోకేశ్‌తో ఆయనకేంటి పోలికని ఎద్దేవా చేశారు. రాజధాని అమరావతి పనులను మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, ఎస్.సవిత మంగళవారం పరిశీలించారు. తొలుత మంత్రుల నివాసాలను తరవాత సచివాలయం, హెచ్ ఓడీ ఐకానిక్ టవర్లను, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల టవర్లను పరిశీలించారు. ఇప్పటికే పూర్తయిన మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాసాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలపై మంత్రులు ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తమను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ముందుగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ అమరావతిలో గ్రాఫిక్స్ నిర్మాణాలంటూ తప్పుడు ప్రచారాలు మిగతా 2లో...

## విద్యుత్ ఛార్జీలు పెంచలేదు, ట్రూడౌన్ చేశాం: మంత్రి గొట్టిపాటి

వివరాలు 2 లో

## ఫుకెట్-ఢిల్లీ ఎయిరిండియా విమానంలో కుదుపులు..

వివరాలు 6 లో

## “విద్య... వసతి.. వికాసం”లో దాతలు భాగస్వాములు కావాలి

వివరాలు 3 లో

# సీపీఐ పాదయాత్రల గోడపత్రికలు ఆవిష్కరణ

### ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి పిలుపు



గూడూరు( సింధూర దర్శిని) 4 ఆగస్టు నెల్లూరు జిల్లా ; జిల్లా వ్యాప్తంగా ఈనెల 6 తేదీ నుండి 16వ తేదీ వరకు ప్రజా సమస్యలపై పాదయాత్రకు రాష్ట్ర సమితి పిలునిచ్చిందని సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి అన్నారు. గూడూరు పట్టణంలోని కటకరాజా వీధిలో ఉన్న సీపీఐ కార్యాలయం ఎదుట పాదయాత్రల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ నుండి పాదయాత్రలు చేపట్టి ప్రజాసమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలునిచ్చారు. నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, పట్టణ కన్వీనర్ సునీల్ మాట్లాడుతూ గూడూరులో అందరి సమన్వయంతో పాదయాత్రలను విజయవంతం చేస్తామన్నారు. అలాగే సెప్టెంబర్ ఒకటిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తామన్నారు. అనంతరం గోడ్ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ మాజీ కార్యదర్శి, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు సీవీఆర్. కుమార్, సీపీఐ నియోజకవర్గం సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు (సీవీఎల్), భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీరా, బీకేఎంయూ నియోజకవర్గ కార్యదర్శి నందవనం శ్రీనివాసమూర్తి, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, అన్వేష్, ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటయ్య, ఎన్బీకేఆర్ నాన్ టీచింగ్ స్టాఫ్ గౌస్ భాయ్, ఏరియా ఆస్పత్రి హెల్పర్స్ యూనియన్ నాయకులు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ప్రజా నాట్య మండలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



గూడూరు(సింధూరదర్శిని)4ఆగస్టు నెల్లూరుజిల్లా; ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి తమ పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని రోటరీ మాజీ అధ్యక్షులు ఎన్.బాలకృష్ణం రాజు తెలియజేశారు. నెల్లటూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాతల సాయంతో స్పోర్ట్స్ మరియు గేమ్స్ మెటీరియల్ ను అందజేశారు. గూడూరు రూరల్ మండలం నెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్గీయ మీనిగల నాగేశ్వరి జ్ఞాపకార్థం వారి భర్త మీనిగల శ్రీనివాసులు దాతృత్వంతో పాఠశాలకు స్పోర్ట్స్ మరియు గేమ్స్ మెటీరియల్‌ను రోటరీ సభ్యుల చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా రోటరీ మాజీ అధ్యక్షులు ఎన్.బాలకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి తమ పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, పేద విద్యార్థులకు చేయూత అందించేందుకు కోటరీ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించారు. క్లబ్ కార్యదర్శి కె.నాగసునీల్, పి.డి.జి మునిగిరీష్, సీనియర్ రొటేరియన్ దశరథరామిరెడ్డి, ఎస్వీ నాగేంద్ర ప్రసాద్, పివీ కృష్ణయ్య, శ్రీధర్ రెడ్డి, వెంకటసురేష్‌బాబు, పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ రాంప్రసాద్, జగదీష్‌నాయుడు, మనోహర్‌నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా కళాశాలలు బంద్

### గోడ పత్రికలు విడుదల చేసిన ఏబీవీపీ నాయకులు



గూడూరు (సింధూర దర్శిని) 4 ఆగస్టు నెల్లూరు జిల్లా ; రాష్ట్రవ్యాప్తంగా నేడు బుధవారం అన్ని కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ గూడూరు శాఖ కార్యకర్తలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి శివ చరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కొరకు అన్ని కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని తెలియజేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 6,800కోట్ల ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యా మాఫియాను అరికట్టాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఇలా పలు రకాల డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ బందులో విద్యార్థులందరూ వేలాదిగా పాల్గొని ప్రభుత్వానికి మన డిమాండ్లను తెలియజేసి సమస్యలు పరిష్కరించే విధంగా జయప్రదం చేయాలని కోరారు. అనంతరం బంద్ కు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సామంత్, విగ్నేష్, హేమంత్ పాల్గొన్నారు.




# "విద్య... వసతి.. వికాసం"లో దాతలు భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపు – పేద విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు కలెక్టర్ వినూత్న ప్రయత్నం అభినందనీయం

### ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాకర్ల సురేష్, వెంకట కృష్ణారెడ్డి

నెల్లూరు(సింధూర దర్శిని) 4 ఆగస్టు నెల్లూరు జిల్లా; ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం జిల్లాలో వినూత్నంగా చేపట్టిన విద్య.. వసతి.. వికాసం కార్యక్రమంలో జిల్లాలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు కూడా తమ భాగస్వామ్యాన్ని పంచుకోవచ్చని, విద్యార్థులకు అవసరమైన వసతులు, సామాగ్రిని హాస్టళ్లకు సమకూర్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దాతలు అందించిన సామాగ్రి, పరికరాలపై వారి పేరును చిరస్థాయిగా నిలిచేలా పొందుపరుస్తామని చెప్పారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో విద్యా.. వసతి.. వికాసం కార్యక్రమాన్ని కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాకర్ల సురేష్, వెంకటకృష్ణారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటలక్ష్మి క్లుప్తంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 155 ఎస్సీ, ఎస్టీ, బీసీ, గిరిజన, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు రెండు నెలల ముందు నుంచే విద్యా.. వసతి.. వికాసం కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు కసరత్తు చేపట్టినట్లు వివరించారు. జిల్లాలోని సీఎస్ఆర్ నిధులు, దాతల సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, మైనింగ్, పరిశ్రమల శాఖల అధికారులు తమ పరిధిలోని సంస్థలకు, ప్రముఖ వ్యక్తులకు ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించి, వారిని ఇందులో భాగస్వామ్యం చేయాలని కోరారు. పేద బిడ్డలకు మంచి చేసే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ వంతు తోడ్పాటు అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పేద విద్యార్థుల హాస్టళ్ళ అభివృద్ధికి సహకారం అందించాలనుకునే దాతలు dbcweo.nlr.18@gmail.com, cpo_nlr@yahoo.co.in ఈమెయిల్స్‌ను సంప్రదించాలని కోరారు.

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యారంగంలో పలు సంస్కరణలు అమలవుతున్నాయని, అదే స్ఫూర్తితో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హాస్టళ్ల అభివృద్ధికి "విద్య.. వసతి.. వికాసం" కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ గొప్ప కార్యక్రమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కలెక్టర్ నిర్ణయాన్ని ప్రత్యేకంగా స్వాగతించారు. ఈ పథకం ద్వారా హాస్టళ్ల రూపురేఖలతో పాటు పేద విద్యార్థులకు మంచి వసతి సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. ఈ పథకంలో హాస్టళ్ల కాంపౌండ్ వాల్స్, హాస్టల్ ప్రాంగణాల్లో కాంక్రీట్ ఫ్లోరింగ్, సీసీ కెమెరాలు వంటి ఏర్పాట్లపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ కలెక్టర్ వినూత్న నిర్ణయం సర్వత్రా అభినందనీయమని కొనియాడారు. ఉదయగిరి నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లు, గండిపాళెం గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు లభిస్తాయని సంతోషం వ్యక్తం చేశారు. మరోసారి ఉదయగిరి నియోజకవర్గంలోని హాస్టళ్లలో మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో విజయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ కేశవర్ధన్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి శోభారాణి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సుజాత, సంక్షేమ హాస్టళ్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల వైద్య సాయానికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి


### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

### కోవూరు నియోజకవర్గంలో 49 మంది లబ్ధిదారులకు రూ. 42.17 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తరపున రూ. 8.16 లక్షల ఆర్థిక సాయం అందజేత

### కూటమి ప్రభుత్వం వచ్చాక కోవూరులోనే రూ. 10.50 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

### '2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచారంలో భాగంగా ఇప్పటివరకు 46 శాతం ఇళ్ల సందర్శన పూర్తి




నెల్లూరు (సింధూరదర్శిని) 4 ఆగస్టు నెల్లూరు జిల్లా; అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా పెద్ద దిక్కుగా నిలిచి ఆర్థిక ఆసరా అందిస్తున్నారని కోవూరు శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గానికి చెందిన 49 మంది లబ్ధిదారులకు రూ.42.17లక్షల విలువైన సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. అలాగే నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తరపున రూ. 8.16లక్షల ఆర్థిక సాయాన్ని బాధితులకు అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల వ్యవధిలో కోవూరు నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని 27 సార్లు నిర్వహించామని, ఇప్పటివరకు దాదాపు రూ. 10.50కోట్ల మేర పేదలకు వైద్య సహాయం అందించామని వివరించారు. పేద ప్రజలను ఆదుకుంటున్నందుకు ముఖ్యమంత్రికి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

**ఇంటింటి ప్రచారం 46 శాతం పూర్తి**

ప్రభుత్వం చేపట్టిన '2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని ప్రశాంతి రెడ్డి తెలిపారు. అధిష్ఠానం పిలుపు మేరకు 45 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారంతో 9వరోజు పూర్తి చేసుకున్నామని, ఇప్పటికే నియోజకవర్గంలో 46శాతం ఇళ్లను సందర్శించామని వెల్లడించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను దాదాపు 99 శాతం అమలు చేసి పథకాలను సూపర్ హిట్ చేశామని ప్రజలకు వివరించాలన్నారు.

**రూ. 770 కోట్లతో రికార్డు స్థాయి అభివృద్ధి**

గడిచిన రెండేళ్ల కాలంలో కోవూరు నియోజకవర్గంలో దాదాపు రూ.780కోట్ల వ్యయంతో భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని 82 పంచాయతీల్లో ప్రతి ప్రాంతంలోనూ ఏదో ఒక అభివృద్ధి పని పూర్తి చేశామని, కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం పట్టణాల వార్డుల్లో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించామని పేర్కొన్నారు. నాయకులు ప్రజల వద్దకు వెళ్లినప్పుడు ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించడంతో పాటు, ప్రజలకు ఇంకా ఏం కావాలనే విషయాలను, వారి సమస్యలను తెలుసుకుని తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అన్ని మండలాల్లో కష్టపడి పనిచేస్తున్న కూటమి నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

# బిడ్డకు ముర్రిపాలు మొదటి టీకా

### తిక్కవరం ఎస్టి కాలనీలో తల్లిపాల వారోత్సవాలు



గూడూరు( సింధూరదర్శిని) 4 ఆగస్టు నెల్లూరు జిల్లా; తల్లి పాల వారోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ షేక్. మెహబూబి ఆదేశాల మేరకు చిల్లకూరు మండల పరిధిలోని తిక్కవరం ఎస్టీ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం గర్భవతులను, బాలింతలను, తల్లలను సమావేశపరిచి సమావేశం నిర్వహించారు. గర్భవతులు ప్రసవించిన వెంటనే బిడ్డకు ముర్రిపాలు పట్టించాలి. ముర్రిపాలు బిడ్డకు మొదట టీకాగా పనిచేస్తాయి. బిడ్డకు కేవలం ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. గ్లూకోస్ వాటర్ , తేనె వంటి పదార్థాలు బిడ్డకు ఇవ్వకూడదు. కనీసం బిడ్డకు తల్లిపాలు రెండు సంవత్సరాలు కచ్చితంగా ఇవ్వాలి. బిడ్డకు డబ్బా పాలు వాడకూడదు. బిడ్డకు పాలు కూర్చొని ఇవ్వాలి. పడుకొని బిడ్డకు ఎట్టి పరిస్థితిలోనూ పాలు ఇవ్వకూడదు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల క్యాన్సర్ రాదు. క్యారెట్, బీట్రూట్ వంటివి పాల ఉత్పత్తిని పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్. రేణుకమ్మ, విజయలక్ష్మి, రమణమ్మ, శేషమ్మ పాల్గొన్నారు.

## మద్దిలేడు అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

### సూపర్వైజర్లు ప్రియాంక, హరిత




శ్రీకాళహస్తి (సింధూరదర్శిని) 4 ఆగస్టు తిరుపతి జిల్లా; శ్రీకాళహస్తి రూరల్ మండలం ఈశ్వరయ్య గిరిజన కాలనీ మద్దిలేడు అంగన్వాడి కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రగతి స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించారు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు ప్రియాంక హరిత మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకి లభించే మొట్టమొదటి టీ కా అని తెలిపారు. శిశువు జన్మించిన మొదటి అరగంటలోపు తల్లి శిశువు కు పాలు ఇవ్వడం ప్రతిరోజు రోజుకి 8 నుండి పది సార్లు పాలు ఇవ్వడం బిడ్డకే శ్రేష్టమని ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ప్రతి తల్లి కుటుంబ సభ్యుల బాధ్యతని తల్లిపాలతో శిశు మరణాలు గణనీయంగా తగ్గించవచ్చునని ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని దానితో పాటు సమీకృత ఆహారం ఆకుకూరలు కాయగూరలు పండ్లు గుడ్లు , క్రమం తప్పక తీసుకోవాలని వారు తెలిపారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తల్లిపాలలో శిశువు కావలసిన అన్ని పోషకాలు రక్షణ సహజంగానే ఉంటాయని బిడ్డ పుట్టిన వెంటనే చనుపాలు పిండకుండా బిడ్డకు ఇవ్వాలని తెలిపారు తల్లి బిడ్డకు పాలు ఇచ్చుట వలన తల్లికి గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి రావడంతో పాటు రొమ్ము క్యాన్సర్ రాకుండా నివారించవచ్చునని తెలిపారు తల్లిపాలు సహజసిద్ధంగా లభించే శిశువుకు అమూల్యమైన ఆహారం బాలింతకు పౌష్టికాహారంతో పాటు తగినంత విశ్రాంతి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడి టీచర్లు సౌజన్య మంజులవాని పాల్గొన్నారు. తరువాత గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం అందించారు.

## బిడ్డకు ముర్రిపాలు ఎంతో శ్రేష్టం

### బల్లవోలు, మొమిడి అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు



గూడూరు(సింధూరదర్శిని)4 ఆగస్టు నెల్లూరుజిల్లా; తల్లిపాల వారోత్సవాల లో భాగంగా చిల్లకూరు మండలంలోని చింతవరం సెక్టార్లోని బల్లవోలు, మొమిడిలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో మంగళవారం గర్భవతులను, బాలింతలను, తల్లలను సమావేశపరిచి సమావేశం నిర్వహించారు. గర్భవతులు ప్రసవించిన వెంటనే బిడ్డకు ముర్రిపాలు పట్టించాలి. ముర్రిపాలు బిడ్డకు మొదట టీకాగా పనిచేస్తాయి. బిడ్డకు కేవలం ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. గ్లూకోస్ వాటర్ , తేనె వంటి పదార్థాలు బిడ్డకు ఇవ్వకూడదు. కనీసం బిడ్డకు తల్లిపాలు రెండు సంవత్సరాలు కచ్చితంగా ఇవ్వాలి. బిడ్డకు డబ్బా పాలు వాడకూడదు. బిడ్డకు పాలు కూర్చొని ఇవ్వాలి. పడుకొని బిడ్డకు ఎట్టి పరిస్థితిలోనూ పాలు ఇవ్వకూడదు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల క్యాన్సర్ రాదు. క్యారెట్, బీట్రూట్ వంటివి పాల ఉత్పత్తిని పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శివ జ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు సాయమ్మ, అరుణ, అమరావతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

### కంకణాల పెంచలనాయుడు




గూడూరు (సింధూర దర్శిని) 4 ఆగస్టు నెల్లూరు జిల్లా ; గూడూరును జిల్లా చేయాలని గత 248 రోజులుగా గాంధీ బొమ్మ సెంటర్ లో ఏర్పాటు చేసిన శిబిరం వద్ద గూడూరు ప్రజలు వచ్చి సంఘీభావం తెలిపారు. త్వరలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మన గూడూరును జిల్లా చేయబోతున్నారు అని గూడూరు జిల్లా పోరాట సమితి అధ్యక్షుడు కంకణాల పెంచల నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో యారం వెంకట సుబ్బయ్య, మంజులమ్మ,శ్రీ గౌరి ఎల్లసిరి సుబ్బారెడ్డి ఉప్పు రాము కనగలూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత చైతన్యంతో సార్ధక నాయకత్వం

**జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు - భావోద్వేగ సామరస్యం, మానసిక ప్రశాంతతతో సమర్ధవంతమైన పరిపాలన**

**డి.ఆర్.ఓ. జి.నరసింహులు - అధికారులు ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ నియంత్రణపై దృష్టి పెట్టాలి - లీడర్షిప్ కోచ్ కార్తీక్ పూవనం**

**జిల్లా అధికారులకు ఆచరణాత్మక పద్ధతులపై అవగాహన కల్పించిన లీడర్షిప్ కోచ్ కార్తీక్ పూవనం**




తిరుపతి( సింధూర దర్శిని) 4 ఆగస్టు తిరుపతి జిల్లా; ప్రభుత్వ పరిపాలనలో సమర్ధవంతమైన నాయకత్వం అందించాలంటే అధికారులకు వృత్తిపరమైన నైపుణ్యాలతో పాటు అంతర్గత చైతన్యం, భావోద్వేగ సమతుల్యత, మానసిక స్పష్టత, ఒత్తిడిని నిర్వహించే సామర్థ్యం ఎంతో అవసరమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు మరియు ప్రముఖ లీడర్షిప్ కోచ్, రచయిత, ట్రావెల్ ఎక్స్ప్లోరర్ కార్తీక్ పూవనం సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి వివిధ శాఖల అధిపతుల కోసం "అంతర్గత చైతన్యం-సార్ధక నాయకత్వం కోసం గాఢమైన భావోద్వేగ సామరస్యాన్ని సృష్టించడం" అనే అంశంపై ప్రత్యేక మోటివేషనల్ వర్క్షాప్ నందు జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, ప్రముఖ లీడర్షిప్ కోచ్, రచయిత, ట్రావెల్ ఎక్స్ప్లోరర్ కార్తీక్ పూవనం, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అంతర్గత చైతన్యంతో సార్ధక నాయకత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లా అధికారుల సామర్థ్యాన్ని పెంపొందించడం, సమర్ధ నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడం, ఒత్తిడి నిర్వహణపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఉద్యోగులు రోజువారీ పరిపాలనా బాధ్యతల నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనే పద్ధతులు, సమస్యలను పరిష్కార దృక్పథంతో విశ్లేషించే విధానం, సానుకూల ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని, అలాగే ఆత్మపరిశీలన, శ్వాసాభ్యాసం, భావోద్వేగ నియంత్రణ వంటి ఆచరణాత్మక పద్ధతులను అధికారులు అనుసరించడం ద్వారా వ్యక్తిగత, వృత్తి పరమైన సామర్థ్యాలను మెరుగుపర్చుకోవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యులతో సమయం గడపడం, కార్యాలయాల్లో పరస్పర అవగాహనతో కూడిన పని వాతావరణాన్ని నెలకొల్పడం, సిబ్బంది సమస్యలను వినడం, బృంద స్ఫూర్తితో పనిచేయడం సమర్థ నాయకత్వానికి కీలకమని పేర్కొన్నారు. ఇతరులతో పోల్చుకోవడం కంటే వ్యక్తిగత అభివృద్ధిపై దృష్టి సారించడం, కృతజ్ఞతా భావాన్ని పెంపొందించుకోవడం, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మానసిక ప్రశాంతతను కాపాడుకోవచ్చని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే అధికారులు మానవీయ దృక్పథం, సమయపాలన, స్పష్టమైన నిర్ణయ సామర్థ్యం, బృందస్ఫూర్తి, సానుకూల వైఖరిని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ... భావోద్వేగ సామరస్యం, మానసిక ప్రశాంతతతో సమర్ధవంతమైన పరిపాలన ను అందించావచ్చన్నారు. అంతర్గత చైతన్యం - సార్ధక నాయకత్వం కోసం దృఢమైన భావోద్వేగ సామరస్యాన్ని సృష్టించడం" అనే అంశంపై ప్రముఖ లీడర్షిప్ కోచ్, రచయిత, ట్రావెల్ ఎక్స్ప్లోరర్ కార్తీక్ పూవనం వారు భావోద్వేగ సమతుల్యత, ఒత్తిడి నిర్వహణ, మానసిక స్పష్టత, నిర్ణయ సామర్థ్యం, అంతర్వ్యక్తి సంబంధాలు, సానుకూల ఆలోచనా విధానం, సమర్ధవంతమైన నాయకత్వంపై ఆచరణాత్మక సూచనలు అందించారు. అధికారుల వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితాల్లో ఈ అంశాలు మెరుగైన పనితీరుకు దోహదపడతాయని వివరించారు.ప్రముఖ లీడర్షిప్ కోచ్, రచయిత, ట్రావెల్ ఎక్స్ప్లోరర్ మాట్లాడుతూ అధికారులు ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ నియంత్రణపై దృష్టి పెట్టాలన్నారు. జీవితంలో ఎదురయ్యే పరిస్థితుల కంటే వాటికి మనం ఇచ్చే స్పందనే ముఖ్యమని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ కార్తీక్ పూవనం అన్నారు. భావోద్వేగాలను అర్థం చేసుకుని సమర్థంగా నిర్వహించగలిగితే క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా, స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. సమయం జీవితంలో అత్యంత విలువైన వనరని, ఇతరుల ప్రవర్తన లేదా అనవసర ఆలోచనల కోసం సమయం, మానసిక ప్రశాంతతను కోల్పోకూడదని సూచించారు. ప్రతి రోజు స్పష్టమైన సంకల్పంతో ప్రారంభించి, ఆరోగ్యం, కుటుంబ సంతోషం, మానసిక ప్రశాంతత కోసం బాధ్యతను స్వయంగా తీసుకోవాలని పేర్కొన్నారు. విభాగాధిపతులు, అధికారులు ఒత్తిడిని సమర్ధవంతంగా నిర్వహించుకోవడం నాయకత్వంలో కీలకమని తెలిపారు. సమస్యలను పెద్దవిగా భావించకుండా వాటిని చిన్న భాగాలుగా విభజించి పరిష్కార దిశగా ఆలోచించాలని సూచించారు. ప్రశాంతమైన శ్వాస, ఆత్మపరిశీలన, సానుకూల ఆలోచన వంటి సాధనలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని చెప్పారు. ఇతరులతో పోల్చుకోవడం అనవసర ఒత్తిడికి దారితీస్తుందని, ప్రతి విజయానికి వెనుక ఉన్న కృషిని కూడా గుర్తించాలని పేర్కొన్నారు. జీవితంలో ఉన్న మంచి విషయాల పట్ల కృతజ్ఞతా భావాన్ని పెంపొందించుకోవడం మానసిక ప్రశాంతతకు దోహదపడుతుందని, ప్రతిరోజూ కృతజ్ఞతగా భావించే అంశాలను నమోదు చేసుకునే అలవాటు చేసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులతో ప్రత్యక్ష సంభాషణలు, కలిసి సమయం గడపడం, పిల్లల భావాలను వినడం కుటుంబ బంధాలను బలోపేతం చేస్తాయని తెలిపారు. అలాగే అధికారులు తమ సిబ్బంది సమస్యలను వినడం, వారి భావోద్వేగాలను అర్థం చేసుకోవడం ద్వారా మెరుగైన నాయకత్వాన్ని ప్రదర్శించగలరని చెప్పారు. వర్క్షాప్లో 'సిక్స్-స్టెప్ రీఫ్రేమింగ్ టెక్నిక్', శ్వాసాభ్యాసం వంటి ఆచరణాత్మక పద్ధతులను వివరించారు. రోజూ కొద్ది నిమిషాలు శ్వాసపై దృష్టి పెట్టడం ద్వారా ఒత్తిడి తగ్గి నిర్ణయ సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు. డబ్బు, ఆస్తులు తిరిగి సంపాదించుకోవచ్చు గానీ ఆరోగ్యాన్ని కోల్పోతే తిరిగి పొందడం కష్టమని పేర్కొంటూ, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అధికారులు మానవీయ దృక్పథం, సానుకూల ఆలోచన, సమయపాలన, బృందస్ఫూర్తి వంటి లక్షణాలను పెంపొందించుకుని ప్రజా సేవలో మరింత సమర్థంగా పనిచేయాలని కార్తీక్ పూవనం పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, శివశంకర్ నాయక్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి, డిపిఓ సుశీలా దేవి, డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, డ్వామా పిడి లోతోటి, సి పి ఓ రాజశేఖర్, డి ఏం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, స్కిల్ డేవలెప్మెంట్ అధికారి లోకనాథం, ఆర్ టీ ఓ మురళి మోహన్, ఆర్ అండ్ బి ఎస్ఈ రాజా నాయక్, అగ్నిమాపక అధికారి రమణయ్య, బి సి కార్పొరేషన్ అధికారి భరత్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి చిన్నలాలప్ప, మెప్మా అధికారి చిన్న రెడ్డయ్య, ఇండస్ట్రీస్ జిఎం చంద్రశేఖరరావు , సంబంధిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శమూర్తి మండలి వెంకట కృష్ణారావు సేవలు చిరస్మరణీయం

**చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు**



తిరుపతి( సింధూర దర్శిని) 4 ఆగస్టు తిరుపతి జిల్లా ; సమాజ సేవ, ప్రజా సంక్షేమం, విద్యా రంగం అభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం విశేష కృషి చేసిన ఆదర్శమూర్తి మండలి వెంకట కృష్ణారావు సేవలు చిరస్మరణీయమని జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు పేర్కొన్నారు. మండలి వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, మండలి వెంకట కృష్ణారావు ప్రజా జీవితంలో విలువలకు, సిద్ధాంతాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని అన్నారు. ముఖ్యంగా విద్య, గ్రామీణాభివృద్ధి, సామాజిక సేవ, భాషా-సాంస్కృతిక రంగాల అభివృద్ధికి ఆయన అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా మండలి వెంకట కృష్ణారావు ప్రజల మనస్సుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. పదవులను ప్రజాసేవకు ఒక సాధనంగా భావించి, సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, ప్రోత్సాహానికి మండలి వెంకట కృష్ణారావు చేసిన కృషి ప్రత్యేకంగా గుర్తించదగినదని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను, ప్రజాసేవా స్ఫూర్తిని నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా జీవితంలో నిజాయితీ, నిబద్ధత, సేవాభావంతో పనిచేసిన మహనీయుల జీవిత చరిత్రలను యువత తెలుసుకోవడం ద్వారా సమాజం పట్ల బాధ్యత, సేవా దృక్పథం పెంపొందుతుందని ఆయన అన్నారు. మండలి వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తూ, ఆయన ఆశయాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెట్విన్ సీఈవో యశ్వంత్. స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఆర్ లోకనాథం జిల్లా టూరిజం శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, సమాచార శాఖ డిడి గురు స్వామి శెట్టి కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి నివాళులర్పించారు.

# జొన్నవాడ క్షేత్రంలో హుండీ లెక్కింపు

### సహాయక కమిషనర్ ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి

బుచ్చిరెడ్డిపాలెం (సింధూర దర్శిని)4 ఆగస్టు నెల్లూరు జిల్లా; ప్రముఖ పుణ్య క్షేత్రమైన జొన్నవాడ క్షేత్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానము నందు సోమవారం హుండీలు లెక్కింపు కార్యక్రమం దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు, చైర్మన్ మరియు ధర్మకర్త మండలి సభ్యులు, దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో హుండీలు తెరిచి భక్తులు శ్రీవార్లకు సమర్పించిన కానుకలను లెక్కించారు. తేదీ 18.05.2026 నుండి తేదీ 03.08.2026 వరకు అనగా 78 రోజులకు గాను శ్రీ వార్ల ప్రధాన ఆలయ హుండీలు ద్వారా ఆదాయం రూ. 47,01,330/- యూఎస్ డాలర్ 20, చైనా యువాన్ 10, నేపాల్ రూపాయి 10, బంగారు వస్తువులు 90 గ్రాములు, వెండి వస్తువులు 191 గ్రాములు, అన్నప్రసాద హుండీ ద్వారా రూ. 2,33,771/- భక్తులు శ్రీవార్ల హుండీ ద్వారా సమర్పించారు. ఈ కార్యక్రమములో బి నాగమల్లేశ్వర రాజు , పర్యవేక్షణాధికారి, దేవదాయ ధర్మదాయ శాఖ, కోవూరు, దేవస్థాన చైర్మన్



తిరుమూరు అశోక్ రెడ్డి, దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, ధర్మకర్త మండలి సభ్యులు కీలుకుప్ప శ్రీనివాసులు, జొన్నవాడ విఆర్ఎ ఆలం మునికృష్ణ, యం వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ, బుచ్చిరెడ్డిపాలెం పి ఎస్, స్థానిక ఏపీజీ బ్యాంక్ అధికారులు, ఆలయ సిబ్బంది మరియు ఎస్. సుబ్బారాయుడు అధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగులు, సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద రాష్ట్రానికి రూ.3,635.57కోట్ల రుణాలు

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నకు పార్లమెంట్‌లో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ సమాధానం

ఆంధ్రప్రదేశ్‌లో 6,850 ప్రాజెక్టులకు మంజూరు, ఇప్పటికే 4,272 ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో రుణాలు విడుదల

నెల్లూరు జిల్లాలోనే రూ. 314.09 కోట్ల రుణాలతో 370 ప్రాజెక్టులు ఆమోదం

రైతు ఆదాయం 11-15% పెరిగిందని ఐఐఎం అహ్మదాబాద్ అధ్యయనం వెల్లడి

నెల్లూరు( సింధూర దర్శిని) 4 ఆగస్టు నెల్లూరు జిల్లా ; కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ మౌలిక వసతుల కల్పనకు రూ. 3,635.57 కోట్ల రుణాలు మంజూరైనట్లు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ వెల్లడించారు. నెల్లూరు లోక్‌సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్లమెంట్‌లో అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు మంత్రి మంగళవారం సమాధానం ఇచ్చారు.



### ప్రాజెక్టుల వివరాలు, నిధుల విడుదల

కేంద్ర మంత్రి తెలిపిన వివరాల ప్రకారం, 2026 జూన్ 30 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 6,850 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో రూ. 1,989.51 కోట్లను ఇప్పటికే విడుదల చేయగా, 4,272 ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో రుణాలు అందాయని తెలిపారు. జిల్లాల వారీగా మంజూరైన ప్రాజెక్టులు, రుణాల వివరాలను కూడా కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. తూర్పు గోదావరి జిల్లాలో అత్యధికంగా 633 ప్రాజెక్టులకు రూ.373.13 కోట్ల రుణాలు మంజూరు కాగా, వీటిలో 442 ప్రాజెక్టులకు రూ.207.37 కోట్లు విడుదలయ్యాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో 618 ప్రాజెక్టులకు రూ.220.90 కోట్లు మంజూరు చేయగా, 376 ప్రాజెక్టులకు రూ.147.22 కోట్లు విడుదలయ్యాయి. నంద్యాల జిల్లాలో 554 ప్రాజెక్టులకు రూ.223.50 కోట్లు మంజూరు కాగా, 395 ప్రాజెక్టులకు రూ.130.11 కోట్లు విడుదలయ్యాయి. అనంతపురం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో చెరో 370 ప్రాజెక్టులకు వరుసగా రూ.166.05 కోట్లు, రూ.314.09 కోట్ల రుణాలు మంజూరయ్యాయి. వీటిలో అనంతపురం జిల్లాలో 207 ప్రాజెక్టులకు రూ.73.86 కోట్లు, నెల్లూరు జిల్లాలో 268 ప్రాజెక్టులకు రూ.108.44 కోట్లు విడుదలయ్యాయి.

కృష్ణా జిల్లాలో 367 ప్రాజెక్టులకు రూ.201.92 కోట్లు మంజూరు కాగా, 137 ప్రాజెక్టులకు రూ.79.15 కోట్లు విడుదలయ్యాయి. ఏలూరు జిల్లాలో 341 ప్రాజెక్టులకు రూ.193.54 కోట్లు మంజూరు చేసి, 251 ప్రాజెక్టులకు రూ.122.44 కోట్లు విడుదల చేశారు. కాకినాడ జిల్లాలో 335 ప్రాజెక్టులకు రూ.158.92 కోట్లు మంజూరు చేయగా, 271 ప్రాజెక్టులకు రూ.100.06 కోట్లు విడుదలయ్యాయి. శ్రీకాకుళం జిల్లాలో 325 ప్రాజెక్టులకు రూ.129.65 కోట్లు మంజూరు చేసి, 225 ప్రాజెక్టులకు రూ.83.33 కోట్లు విడుదల చేశారు. విజయనగరం జిల్లాలో 320 ప్రాజెక్టులకు రూ.124.73 కోట్లు మంజూరు కాగా, 217 ప్రాజెక్టులకు రూ.85.30 కోట్లు విడుదలయ్యాయి. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 284 ప్రాజెక్టులకు రూ.86.10 కోట్లు మంజూరు చేసి, 177 ప్రాజెక్టులకు రూ.53.74 కోట్లు విడుదల చేశారు. పల్నాడు జిల్లాలో 283 ప్రాజెక్టులకు రూ.225.48 కోట్లు మంజూరు కాగా, 141 ప్రాజెక్టులకు రూ.132.61 కోట్లు విడుదలయ్యాయి. కర్నూలు జిల్లాలో 268 ప్రాజెక్టులకు రూ.131.65 కోట్లు మంజూరు చేసి, 146 ప్రాజెక్టులకు రూ.66.79 కోట్లు విడుదల చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో 230 ప్రాజెక్టులకు రూ.127.53 కోట్లు మంజూరు కాగా, 139 ప్రాజెక్టులకు రూ.53.55 కోట్లు విడుదలయ్యాయి. గుంటూరు జిల్లాలో 224 ప్రాజెక్టులకు రూ.252.06 కోట్లు మంజూరు చేసి, 118 ప్రాజెక్టులకు రూ.165.15 కోట్లు విడుదల చేశారు. బాపట్ల జిల్లాలో 217 ప్రాజెక్టులకు రూ.109.14 కోట్లు మంజూరు కాగా, 123 ప్రాజెక్టులకు రూ.68.57 కోట్లు విడుదలయ్యాయి. వైఎస్సార్ జిల్లాలో 193 ప్రాజెక్టులకు రూ.85.53 కోట్లు మంజూరు చేసి, 144 ప్రాజెక్టులకు రూ.62.09 కోట్లు విడుదల చేశారు. ప్రకాశం జిల్లాలో 170 ప్రాజెక్టులకు రూ.111.19 కోట్లు మంజూరు కాగా, 105 ప్రాజెక్టులకు రూ.58.64 కోట్లు విడుదలయ్యాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో 163 ప్రాజెక్టులకు రూ.55.72 కోట్లు మంజూరు చేసి, 41 ప్రాజెక్టులకు రూ.6 కోట్ల రుణాలు విడుదల చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 162 ప్రాజెక్టులకు రూ.67.90 కోట్లు మంజూరు కాగా, 108 ప్రాజెక్టులకు రూ.41.51 కోట్లు విడుదలయ్యాయి. తిరుపతి జిల్లాలో 141 ప్రాజెక్టులకు రూ.128.27 కోట్లు మంజూరు చేసి, 80 ప్రాజెక్టులకు రూ.54.60 కోట్లు విడుదల చేశారు.ప్రత్యేకంగా అనకాపల్లి జిల్లాలో 81 ప్రాజెక్టులకు రూ.29.02 కోట్లు, చిత్తూరు జిల్లాలో 79 ప్రాజెక్టులకు రూ.73.87 కోట్లు, అన్నమయ్య జిల్లాలో 49 ప్రాజెక్టులకు రూ.10.83 కోట్లు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 43 ప్రాజెక్టులకు రూ.18.19 కోట్లు, విశాఖపట్నం జిల్లాలో 30 ప్రాజెక్టులకు రూ.16.63 కోట్ల రుణాలు మంజూరయ్యాయి. మార్కాపురం, పోలవరం జిల్లాలకు సంబంధించి ఎలాంటి ప్రాజెక్టులు నమోదు కాలేదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఏఐఎఫ్ పథకం వల్ల కలిగిన ప్రయోజనాలపై ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అహ్మదాబాద్ 2025 నవంబర్‌లో నిర్వహించిన ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అధ్యయనం వివరాలను కేంద్ర మంత్రి వివరించారు. పంట కోత అనంతరం అవసరమయ్యే మౌలిక వసతులు, ప్రాసెసింగ్, మెకనైజేషన్ మెరుగుపడటం వల్ల పంట వ్యర్థాలు/నష్టాలు 5 నుంచి 15 శాతం తగ్గి, రైతుల ఆదాయం 11 నుండి 15 శాతం పెరిగింది. అలానే ప్రతి ఏఐఎఫ్ యూనిట్ ద్వారా సీజన్‌లో సగటున 12-13 మందికి, సాధారణ రోజుల్లో 6 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తోంది. అలాగే రవాణా, మార్కెటింగ్, ప్యాకేజింగ్ రంగాల ద్వారా మరొక 19 మందికి పరోక్ష ఉపాధి దక్కుతోందని అధ్యయనం స్పష్టం చేసింది.


# క్రీడాకారులకు బహుమతులు ప్రధానం





## ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

గూడూరు( సింధూర దర్శిని) 4 ఆగస్టు నెల్లూరు జిల్లా ; రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అల్లూరి ఆదిశేషారెడ్డి మెమోరియల్ ట్రోఫీ విజేత లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్ జూలై 30వ తారీకు నుంచి ఆరు రోజులపాటు నిర్వహించిన అంతర్ పాఠశాల క్రికెట్ పోటీలలో మొత్తం 20 జట్లు పాల్గొనగా ఆ జట్లలోని లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ మరియు జిల్లా పరిషత్ బాయ్స్ పాఠశాల ఫైనల్కు చేరుకోగా ఈ ఫైనల్స్ లో లిటిల్ ఏంజెల్ స్కూల్ జట్టు విజేతగా నిలిచింది మొదట బ్యాటింగ్ చేపట్టిన జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నిర్ణయత 15 ఓవర్లలో 70 పరుగులు మాత్రమే చేసి ఎనిమిది వికెట్లు కోల్పోయింది అనంతరం బ్యాటింగ్ చేపట్టిన లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ జట్టు కేవలం 11 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఈ టోర్నమెంట్లో బెస్ట్ బ్యాట్స్మెన్ గా దివేష్ 154 పరుగులు చేశారు అలాగే బెస్ట్ బౌలర్గా నబిల్ 10 వికెట్లు తీసుకొని బెస్ట్ బౌలర్గా నిలిచారు అలాగే రోహిత్ అను క్రీడాకారుడు ఎనిమిది వికెట్లు తీసుకోవడమే కాకుండా 111 రన్సు చేసి బెస్ట్ ఆల్రౌండర్ గా నిలిచారు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మున్సిపల్ కమిషనర్ శ్రీ పై మల్లికార్జున రావు మాట్లాడుతూ ఈ రోజుల్లో క్రీడల పట్ల ఆసక్తి ఎంతో పెరిగిందని మా రోజుల్లో క్రీడల పట్ల ఇంత అవగాహన ఉండేది కాదని ఈ తరం యువకులకు క్రీడల్లో ఒక గొప్ప అవకాశం అని క్రీడల వల్ల వెలుపోవటం వలన తట్టుకునేటువంటి శక్తి కలుగుతుందని ఈ క్రీడా కార్యక్రమాలను 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న అల్లురాతి శేషారెడ్డి రోటరీ స్పోర్ట్స్ ట్రస్ట్ కు మరియు రోటరీ క్లబ్ వారికి మరియు గూడూరు క్రికెట్ క్లబ్ హరిచంద్ర రెడ్డి క్రికెట్ క్లబ్ సత్యనారాయణ రెడ్డి క్రికెట్ క్లబ్. అందరికీ తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు నందిమండలం బాలకృష్ణ రాజు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెటర్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎన్. మస్తానయ్య గూడూరు క్రికెట్ క్లబ్ అధ్యక్షులు కొనదల మునిగిరేష్ రోటరీ క్లబ్ సెక్రటరీ కొసరాజు నాగ సునీల్ కుమార్ ఏసీఎస్ సబ్ సెంటర్ కోచ్ కుమార్ మరియు రోటరీ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎస్వి నాగేంద్రప్రసాద్, బి వి శ్రీధర్‌రెడ్డి, పి.హరిప్రసాద్, కోశాధికారి తాళంకి వెంకట సురేష్‌బాబు పబ్లిక్ ఇమేజ్‌చైర్మన్ బొల్లు రాం ప్రసాద్ ఎన్ మనోహర్ నాయుడు పి ప్రసాద్ నాయుడు ఎం జగదీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ పై విద్యార్థులకు సమగ్ర అవగాహన




తిరుపతి (సింధూర దర్శిని) 4 ఆగస్టు తిరుపతి జిల్లా ; తిరుపతి జిల్లాఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళలు, విద్యార్థులు, యువతలో భద్రతా చైతన్యం పెంపొందించేందుకు శక్తిటీమ్ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో బి.ఎడ్. విద్యార్థినులకు శక్తి టీమ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, శక్తి యాప్ వినియోగం మరియు ప్రయోజనాలు, లోన్‌యాప్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, చైల్డ్ పోర్నోగ్రఫీ, సైబర్ నేరాలు, తెలియని లింకులు, వీడియో కాల్స్ ద్వారా జరిగే మోసాలు, సోషల్ మీడియాలో ఫోటోలు పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలు, ఉద్యోగ మోసాలు, ఓటీపీ మోసాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, మహిళల అక్రమ రవాణా, మహిళలపై నేరాలు, డ్రగ్స్ దుష్పరిణామాలు, ట్రాఫిక్ నిబంధనలు, ర్యాపిడో, ఆటో, బైక్ ప్రయాణాల్లో పాటించాల్సిన భద్రతా సూచనలు, సమాజంలో మహిళలకు సంబంధించిన తాజా ఘటనలు, మంచి స్నేహం, మంచి ప్రవర్తన, వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఎల్.బి.నగర్ రోడ్డులోని ఎస్పీడబ్ల్యూ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శక్తి టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. సైబర్ నేరాలు, శక్తి యాప్, లోన్ యాప్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, సోషల్ మీడియా దుర్వినియోగం, తెలియని లింకులు, వీడియో కాల్స్, డ్రగ్స్, ట్రాఫిక్ నిబంధనలు, సెల్‌ఫోన్ మరియు సోషల్ మీడియా అధిక వినియోగం వల్ల కలిగే నష్టాలు, ఆన్‌లైన్ గేమ్స్, మంచి అలవాట్లు, మంచి స్నేహం, మహిళలపై నేరాలు, మహిళల అక్రమ రవాణా, సమాజంలో చోటుచేసుకుంటున్న మహిళలకు సంబంధించిన ఘటనలు, అత్యవసర హెల్ప్‌లైన్ సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి టీమ్ విద్యార్థులు అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, ఫోటోలు, బ్యాంకింగ్ సమాచారం ఇతరులతో పంచుకోవద్దని, సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్, అత్యవసర పరిస్థితుల్లో డయల్-112ను సంప్రదించాలని సూచించింది.



## ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి ఎక్సలైన్స్ అవార్డు

గూడూరు( సింధూరదర్శిని)4 ఆగస్టు నెల్లూరు జిల్లా; చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము పాలకవర్గానికి మరియు సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు. విజయవాడలో జరిగిన ఆప్తకాబ్ 63వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని గూడూరు డివిజన్ చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి ప్రతిభ కనబరిచినందుకు గాను ప్రతిష్టాత్మకమైన "ఎక్సలెన్స్ అవార్డు" లభించడం ఎంతో గర్వకారణం.రైతులకు నిరంతరం మెరుగైన సేవలు అందిస్తూ, సంఘాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ఈ ఘనత సాధించినందుకు గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మరియు పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీ పూర్తి సహాయ సహకారాలు చిల్లకూరు పిఏసిఎస్‌కి అందించినందుకు గాను కొండ రామచంద్రారెడ్డి(అధ్యక్షులు), రాజనేని రామా నాయుడు (సి.ఈ.ఓ),కొండూరు రాధాకృష్ణ (సిబ్బంది),మల్లేశ్వరయ్య (సిబ్బంది), షేక్ సలీం (సిబ్బంది),వారికి మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సిబ్బంది అంతటికీ హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.మీ కృషి, నిబద్ధత నెల్లూరు జిల్లాకే కాకుండా సహకార రంగానికి ఎంతో స్ఫూర్తిదాయకం. మున్ముందు చిల్లకూరు పి ఏ సి ఎస్ కి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, రైతు సోదరులకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.

## అదనంగా అంతస్తులు నిర్మించిన భవనాలను గుర్తించాలి

కమిషనర్ వై ఓ.నందన్



నెల్లూరు( సింధూరదర్శిని) 4 ఆగస్టు నెల్లూరు జిల్లా; నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంగళవారం రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ రెవిన్యూ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ 2026 - 27 మొదటి అర్థ సంవత్సరము సెప్టెంబరు నెలతో పూర్తి అగు సమయానికి నిర్దేశించిన రెవెన్యూ లక్ష్యాలు పూర్తిస్థాయిలో వసూళ్లు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో కష్టంతో కాకుండా అందరూ ఇష్టంతో పని చేయాలని సిబ్బందికి సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను అందుకోవడంలో విఫలమైతే సంబంధిత సిబ్బందికి బదిలీలు తప్పవని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు.అడ్మిన్ కార్యదర్శులు సచివాలయ పరిధిలోని ఖాళీ స్థలాలు, నూతనంగా, అదనంగా అంతస్తులు నిర్మించిన భవనాలను గుర్తించి వెంటనే వాటిని ట్యాక్స్ పరిధిలోకి తీసుకొని రావాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అలాగే పై సూచించిన విషయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించవలసిందిగా ఆదేశించారు. వార్డు సందర్శన సమయములో పన్నులు విధించని భవనాలు గుర్తించిన ఎడల సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే కొంతమంది కార్యదర్శులు బాగా కష్టపడి పనిచేస్తున్నారని కొంతమంది సరిగా పనిచేయడం లేదని గుర్తించామని, వారిలో ఇకనైనా మార్పు రావాలని ఆశిస్తున్నామని లేని పక్షములో చర్యలు తప్పవని హెచ్చరించారు. లాగిన్లలో ఫైల్స్ ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి అనుమతుల కొరకు అధికారులకు పంపవలసినదిగా సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, జోనల్ ఆఫీసర్ వాసు బాబు, రెవిన్యూ ఆఫీసర్లు సమద్, శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్తుకూరులో రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ముత్తుకూరు( సింధూరదర్శిని) 4 ఆగస్టు నెల్లూరు జిల్లా; ముత్తుకూరులో రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి..సంక్షేమం ఎస్టీ కాలనీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంగళవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.గిరిజనుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, త్వరలోనే ఢిల్లీకి వెళుతున్నట్లు తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లో అమలు చేస్తున్న పథకాలను మైదాన ప్రాంతాల్లోని చల్లా యానాదుల కోసం కూడా తెచ్చేలా కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# ఫుకెట్-ఢిల్లీ ఎయిరిండియా విమానంలో కుదుపులు..

**ప్రయాణికులకు గాయాలు**

**ఇద్దరు సిబ్బంది సహా 12 మందికి స్వల్ప గాయాలు**

**ఒక్కసారిగా ఎత్తు తగ్గడంతో పైకప్పుకు తగిలిన ప్రయాణికులు**

**ఘటనను ధ్రువీకరించిన ఎయిరిండియా, ప్రయాణికులు సురక్షితం**

**గాయపడిన వారిని ఎయిర్‌పోర్టులోనే వైద్య కేంద్రానికి తరలింపు**

ఎయిరిండియా విమానంలో ప్రయాణించిన వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. థాయ్ లాండ్ లోని ఫుకెట్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమానం గగనతలంలో ఉన్న సమయంలో తీవ్రమైన కుదుపులకు (ఎయిర్ టర్బులెన్స్) లోనైంది. ఈ ప్రమాదంలో ఇద్దరు విమాన సిబ్బందితో సహా మొత్తం 12 మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ క్రమంలో విమానానికి కూడా స్వల్ప నష్టం వాటిల్లినట్లు సమాచారం. మంగళవారం 134 మంది ప్రయాణికులతో ఫుకెట్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఏఐ-379 విమానం, గగనతలంలో ప్రయాణిస్తున్న సమయంలో వాతావరణం మార్పుల కారణంగా ఒక్కసారిగా కుదుపులకు లోనై ఎత్తు తగ్గింది. ఈ విషయాన్ని ఎయిరిండియా సంస్థ ఒక ప్రకటనలో అధికారికంగా ధ్రువీకరించింది.

విమానం ఒక్కసారిగా కుదుపులకు లోనవ్వడంతో కొందరు ప్రయాణికులు తమ సీట్ల నుంచి పైకి ఎగిరి విమానం పైకప్పును ఢీకొట్టారు. "విమానం హఠాత్తుగా కిందకు పడిపోయినట్లు అనిపించింది. నా తల పైకప్పుకు తగలడంతో కిందపడిపోయాను" అని ఒక ప్రయాణికుడు తన అనుభవాన్ని వివరించారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు.అనంతరం విమానం ఢిల్లీ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయిందని ఎయిరిండియా వెల్లడించింది. గాయపడిన ప్రయాణికులను, సిబ్బందిని వెంటనే విమానాశ్రయంలోని వైద్య కేంద్రానికి తరలించి పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొంది. ఎవరికీ ప్రాణాపాయం లేదని, అందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారని స్పష్టం చేసింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రతే తమ తొలి ప్రాధాన్యమని, ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన అధికారులకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఎయిరిండియా వివరించింది.

# రాత్రి భోజనం ఆలస్యమవుతోందా? ఈ ప్రమాదాల గురించి తెలుసా!

**ఆలస్యంగా భోజనం చేస్తే ఆరోగ్యానికి చేటు – శరీర జీవ గడియారంతో జీర్ణక్రియ ప్రభావితం**

**తిన్న వెంటనే పడుకుంటే యాసిడ్ రిఫ్లక్స్ ప్రమాదం – దీర్ఘకాలంలో మధుమేహం, ఊబకాయం ముప్పు**

**నిద్రకు 2-3 గంటల ముందే భోజనం మంచిది – రాత్రి తేలికపాటి ఆహారం తీసుకోవాలని వైద్యుల సూచన**

ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనంపై చాలా మంది శ్రద్ధ చూపుతారు. కానీ రాత్రి భోజనం మాత్రం పని పూర్తయ్యాక ఎప్పుడైతే సమయం దొరుకుతుందో అప్పుడే చేస్తుంటారు. కొందరైతే తిన్న వెంటనే పడుకుంటారు. ఇది సాధారణ అలవాటులా అనిపించినా.. జీర్ణక్రియ నుంచి గుండె ఆరోగ్యం వరకు ఎన్నో అంశాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. భోజనం ఏది తింటున్నామన్నది ఎంత ముఖ్యమో.. ఎప్పుడు తింటున్నామన్నది కూడా అంతే కీలకమని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి.



**మన శరీరానికీ ఓ గడియారం**

మన శరీరం జీవ గడియారం ప్రకారం పనిచేస్తుంది. పగలు ఆహారాన్ని జీర్ణం చేసే ప్రక్రియ చురుగ్గా ఉంటుంది. రాత్రి సమయం దగ్గరపడే కొద్దీ జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. ఎందుకంటే శరీరం నిద్రకు సిద్ధమవుతుంది. అలాంటి సమయంలో ఎక్కువ తింటే జీర్ణవ్యవస్థపై అదనపు భారం పడుతుంది.

**తిన్న వెంటనే పడుకుంటే సమస్యలు**

రాత్రి ఆలస్యంగా భోజనం చేసి వెంటనే పడుకుంటే కడుపులోని ఆమ్లం ఆహారనాళంలోకి చేరే అవకాశం పెరుగుతుంది. దీంతో గుండెలో మంట, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. ఇది తరచూ జరిగితే దీర్ఘకాలిక యాసిడ్ రిఫ్లక్స్ వ్యాధికి దారి తీసే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. జీర్ణక్రియ పూర్తికాకపోవడంతో నిద్ర కూడా సరిగా పట్టదు.

**కొన్ని సమస్యలు వెంటనే కనిపించవు**

ఒక్కరోజు ఆలస్యంగా భోజనం చేసినంత మాత్రాన పెద్ద సమస్యలు రావు. కానీ అదే అలవాటుగా మారితే క్రమంగా బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, టైప్-2 మధుమేహం, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం పెరిగే అవకాశం ఉంది. రాత్రి సమయంలో శరీరం గ్లూకోజ్, కొవ్వును సమర్థంగా వినియోగించలేకపోవడం కూడా దీనికి ఒక కారణంగా చెబుతున్నారు.

**ఎప్పుడు భోజనం చేయాలి?**

రాత్రి తప్పనిసరిగా ఏడు గంటలకే భోజనం చేయాలనే నిబంధన లేదని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. అయితే నిద్రపోయే సమయానికి కనీసం రెండు నుంచి మూడు గంటల ముందే భోజనం పూర్తి చేయడం మంచిదని సూచిస్తున్నారు. ఆలస్యమైతే నూనె, వేయించిన పదార్థాలు, తీపి పదార్థాల కంటే కూరగాయలు, తక్కువ కొవ్వు ఉన్న ప్రొటీన్, తృణధాన్యాలతో కూడిన తేలికపాటి భోజనం తీసుకోవాలని సూచిస్తున్నారు.

**అందరికీ ఒకే నియమం కాదు**

రాత్రి విధులు చేసే ఉద్యోగులు, వైద్యులు, షిఫ్ట్‌లలో పనిచేసేవాళ్లకు ముందుగానే భోజనం చేయడం కుదరకపోవచ్చు. అలాంటి వారి పరిస్థితి వేరు. అయినా నిద్రకు ముందు భారమైన భోజనం చేయకుండా ఉండటం, జీర్ణక్రియకు తగిన సమయం ఇవ్వడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# ఆటల్లో జోక్యం చేసుకుంటున్నారా? పిల్లల ఎదుగుదలను మీరు అడ్డుకుంటున్నట్టే!

**పిల్లలు స్వేచ్ఛగా ఆడుకునే అలవాటు తగ్గుతోంది**

**పెద్దల జోక్యంతో దెబ్బతింటున్న ఊహాశక్తి**

**ఆటలతో సమస్యల పరిష్కార నైపుణ్యం**

**భాషా, సామాజిక నైపుణ్యాల్లోనూ మెరుగుదల**

**పిల్లల ఆటల్లో పెద్దలు జోక్యం చేసుకోవద్దని నిపుణుల సూచన**



పిల్లలు ఆడుకుంటుంటే పెద్దలు మధ్యలో జోక్యం చేసుకోవడం చాలా ఇళ్లలో కనిపించే దృశ్యమే. "అలా కాదు.. ఇలా ఆడు", "అది తప్పు.. ఇలా చేయి" అంటూ సూచనలు ఇవ్వడం ప్రేమతో చేసే పనిలా అనిపించొచ్చు. కానీ అదే పిల్లల ఊహాశక్తి, సమస్యలు పరిష్కరించే సామర్థ్యం, ఆత్మవిశ్వాసంపై ప్రభావం చూపొచ్చని నిపుణులు చెబుతున్నారు. పిల్లలను వారి ఇష్టానుసారం ఆడనివ్వడం కూడా వారి ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**చిన్న సంఘటన.. పెద్ద సందేశం**

సైకాలజిస్ట్ పీటర్ గ్రే చెప్పిన ఓ సంఘటన ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఇద్దరు ఆరేళ్ల చిన్నారులు చెక్క పలకలను వంతెనగా ఊహించుకుని, మొసళ్లతో నిండిన నదిని దాటే ఆట ఆడుతున్నారు. ఆటకు వాళ్లే నియమాలు పెట్టుకున్నారు. సమస్యలు ఎదురైతే వాళ్లే పరిష్కరించుకున్నారు. అంతలో ఓ పెద్దాయన వచ్చి ఆ పలకలను ఎలా ఉపయోగించాలో చెప్పడంతో ఊహాజనిత ఆట అక్కడితో ఆగిపోయింది. కొద్ది నిమిషాల్లోనే పిల్లలు ఆసక్తి కోల్పోయారు.

**పిల్లల ఆటలు ఎందుకు తగ్గుతున్నాయి?**

గతంతో పోలిస్తే ఇప్పుడు పిల్లల జీవితంలో స్వేచ్ఛగా ఆడుకునే సమయం తగ్గిపోయింది. స్కూల్, ట్యూషన్లు, శిక్షణ తరగతులు, క్రీడా శిక్షణ, పర్యవేక్షణలో జరిగే ప్లే డేట్లు.. ఇలా ప్రతీది ముందే నిర్ణయించినట్టే సాగుతోంది. స్నేహితులతో కలిసి బయట తిరగడం, కొత్త ఆటలు కనిపెట్టడం, పెద్దల జోక్యం లేకుండా గడపడం క్రమంగా తగ్గిపోతోంది.

**స్వేచ్ఛగా ఆడితే ..?**

పిల్లలు తమంతట తామే ఆడుకుంటున్నప్పుడు కేవలం వినోదం మాత్రమే కాదు.. జీవితానికి అవసరమైన ఎన్నో నైపుణ్యాలు కూడా అలవడతాయి. నియమాలు రూపొందించడం, గొడవలు పరిష్కరించడం, రాజీ పడడం, ఓటమిని అంగీకరించడం, సమస్యలకు పరిష్కారం కనుగొనడం లాంటి లక్షణాలు సహజంగానే పెరుగుతాయి. ఊహాశక్తి, భాషా నైపుణ్యం, భావోద్వేగాలను నియంత్రించే సామర్థ్యం కూడా మెరుగుపడతాయి.

**ఆందోళనలకు ఇదే కారణమా?**

ఇటీవలి కాలంలో పిల్లల్లో ఆందోళన, ఒత్తిడి, మానసిక సమస్యలు పెరుగుతున్నాయని పరిశోధనలు చెబుతున్నాయి. దీనికి స్వేచ్ఛగా ఆడుకునే అవకాశాలు తగ్గిపోవడం కూడా ఒక కారణమై ఉండొచ్చని పీటర్ గ్రే అభిప్రాయపడుతున్నారు. అయితే ఇదొక్కటే కారణమని చెప్పలేమని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియా, చదువుల ఒత్తిడి, నిద్రలేమి, జీవనశైలిలో మార్పులు కూడా ప్రభావం చూపుతున్నాయని చెబుతున్నారు.

**కొత్త అధ్యయనం ఏం చెబుతోంది?**

ఆస్ట్రేలియాలో 2,200 మందికిపైగా చిన్నారులపై చేసిన అధ్యయనంలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. చిన్న వయసులో ఎక్కువసేపు స్వేచ్ఛగా ఆడుకున్న పిల్లల్లో రెండేళ్ల తర్వాత భావోద్వేగాలను అదుపులో ఉంచుకునే సామర్థ్యం మెరుగ్గా కనిపించింది. ఇదే లక్షణం భవిష్యత్ చదువు, సంబంధాలు, మానసిక ఆరోగ్యానికి కీలకమని పరిశోధకులు చెబుతున్నారు.

**పెద్దలు ఎప్పుడు వెనక్కి తగ్గాలి?**

పిల్లలు తప్పు చేస్తారేమో, పడిపోతారేమో, గొడవపడతారేమో అన్న ఆందోళనతో తల్లిదండ్రులు వెంటనే జోక్యం చేసుకుంటారు. కానీ ప్రతి చిన్న సమస్యను పెద్దలే పరిష్కరిస్తే పిల్లలకు నేర్చుకునే అవకాశమే దక్కదు. చిన్న చిన్న విభేదాలు, విఫల ప్రయత్నాలు, స్వల్ప ప్రమాదాలు కూడా వారికి జీవిత పాఠాలే. అందుకే అవసరం లేని చోట జోక్యం తగ్గిస్తే పిల్లలు మరింత ఆత్మవిశ్వాసంతో ఎదుగుతారని నిపుణులు సూచిస్తున్నారు.



# టీమిండియాలో కలకలం..

## కోచ్ గౌతం గంభీర్‌పై సీనియర్ల ఫిర్యాదు?

**హెడ్ కోచ్ గంభీర్ కోచింగ్ శైలిపై భారత సీనియర్ ఆటగాళ్ల అసంతృప్తి**

**కొందరు బీసీసీఐ సభ్యులకు, మాజీ క్రికెటర్లకు అనధికారికంగా ఫిర్యాదు**

**ఓటమికి బాధ్యత వహించకుండా ఇతరులను నిందించడమే కారణమని ఆరోపణలు**

**అసంతృప్తి ఉన్నప్పటికీ గంభీర్‌కు అండగా నిలుస్తున్న బీసీసీఐ**

**కోచ్‌గా గంభీర్ భవిష్యత్తుకు కీలకం కానున్న శ్రీలంక టెస్ట్ సిరీస్**

భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కోచింగ్ శైలిపై జట్టులోని కొందరు సీనియర్ ఆటగాళ్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. రాహుల్ ద్రవిడ్ తర్వాత కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గంభీర్ పద్ధతులపై తమకున్న అభ్యంతరాలను కొందరు సీనియర్లు... మాజీ క్రికెటర్లతో పాటు బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్‌లోని సభ్యులకు అనధికారికంగా తెలియజేసినట్లు సమాచారం. ఈ పరిణామంతో గంభీర్‌పై ఒత్తిడి పెరుగుతోంది. జట్టు ఓటమికి గంభీర్ బాధ్యత స్వీకరించడానికి ఇష్టపడటం లేదని, ఓటమి భారాన్ని ఆటగాళ్లు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లేదా సహాయక సిబ్బందిపై నెట్టేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఓ నివేదిక పేర్కొంది. ఓటమికి కారణం యాజమాన్య నిర్ణయాలు కాదన్నట్లుగా అతను వ్యవహరిస్తున్నాడని, ఈ భావనే ఆటగాళ్లలో అసంతృప్తికి కారణమవుతోందని తెలుస్తోంది. ఈ వ్యవహారం డ్రెస్సింగ్ రూమ్‌లోనూ చర్చనీయాంశంగా మారినట్లు సమాచారం. ఈ పరిణామాలపై బోర్డు అధికారులు కూడా ఆందోళన చెందుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.అయితే, ఈ అనధికారిక ఫిర్యాదులు, ఆరోపణలు ఎలా ఉన్నప్పటికీ గౌతమ్ గంభీర్‌పై బీసీసీఐ పూర్తి విశ్వాసంతో ఉన్నట్లు స్పష్టమవుతోంది. జట్టులో ఇప్పటికీ అతడే కీలక అధికారిగా, సర్వాధికారాలు కలిగిన వ్యక్తిగా కొనసాగుతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలలో వైట్-బాల్ సిరీస్‌లలో ఓటములు, స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్టుల్లో వైట్‌వాష్, దక్షిణాఫ్రికాతో సిరీస్ ఓటమి వంటి ఫలితాల నేపథ్యంలో గంభీర్ కోచింగ్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా శ్రీలంకతో జరగబోయే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ గంభీర్, అతని కోచింగ్ బృందానికి అత్యంత కీలకంగా మారింది. పలువురు కీలక ఆటగాళ్లు గాయాల కారణంగా ఈ సిరీస్‌కు అందుబాటులో లేకపోవడం వారికి అదనపు సవాల్‌గా మారింది. ప్రస్తుతానికి ఈ చర్చలన్నీ అనధికారిక స్థాయిలోనే ఉన్నాయని, గంభీర్‌కు బోర్డు మద్దతు కొనసాగుతుందని స్పష్టమవుతోంది.

# ఎల్ఐసీ షేర్లకు షాక్.. కేంద్రం నిర్ణయంతో 8 శాతం పతనం

భారత జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)లో తన వాటాను తగ్గించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో సంస్థ షేర్లు మంగళవారం భారీగా పతనమయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభమైన కొద్ది సేపటికే ఎల్ఐసీ షేరు దాదాపు 8 శాతం వరకు పడిపోయింది. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా ఎల్ఐసీలో 6.5 శాతం వరకు వాటాను విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో 2.5 శాతం ప్రాథమిక ఆఫర్ ఉండగా.. మరో 4 శాతం వరకు గ్రీన్‌షూ ఆప్షన్ కూడా ఉంది. ఈ విక్రయం పూర్తయితే కేంద్రానికి సుమారు రూ.31 వేల కోట్లు సమకూరే అవకాశం ఉంది. ఓఎఫ్ఎస్‌కు ఒక్కో షేరు కనిష్ఠ ధరను రూ.382గా నిర్ణయించారు. ఇది సోమవారం ముగింపు ధర కంటే దాదాపు 11 శాతం తక్కువ. దీంతో మార్కెట్‌లో భారీ అమ్మకాల ఒత్తిడి ఏర్పడి షేరు ధర క్షీణించింది. ఉదయం ట్రేడింగ్‌లో షేరు రూ.390.70 కనిష్ఠ స్థాయికి చేరింది. మంగళవారం నుంచి సంస్థాగత మదుపర్లకు ఓఎఫ్ఎస్ అందుబాటులోకి వచ్చింది. బుధవారం నుంచి రిటైల్ మదుపర్లు కూడా ఇందులో పాల్గొనవచ్చు. ప్రస్తుతం




ఎల్ఐసీలో కేంద్ర ప్రభుత్వానికి 96.5 శాతం వాటా ఉంది. ప్రజల వద్ద కేవలం 3.5 శాతం మాత్రమే ఉంది. ఈ ఓఎఫ్ఎస్ పూర్తయితే ప్రభుత్వ వాటా 90 శాతానికి తగ్గుతుంది. కనీస ప్రజా వాటా నిబంధనలు పాటించేందుకు 2027 మే వరకు గడువు ఇచ్చిన సెబీ ఆదేశాలకు అనుగుణంగానే ఈ చర్య చేపట్టింది.

# అర్ష్‌దీప్‌కు చోటు.. అభిషేక్‌శర్మకు నిరాశ..

**దులీప్ ట్రోఫీ నార్త్ జోన్ టీమ్ ఇదే**

**దులీప్ ట్రోఫీ కోసం నార్త్ జోన్ జట్టు ప్రకటన**

**జమ్మూ కశ్మీర్ ఆటగాడు కన్హయ్య వాధ్వాన్‌కు కెప్టెన్సీ**

**జట్టులో టీమిండియా పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కంబోజ్**

**పంజాబ్ స్టార్స్ అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రన్‌లకు నిరాశ**

**శ్రీలంక పర్యటన కారణంగా గిల్, ఆకిబ్ నబీ దూరం**



దేశవాళీ క్రికెట్ టోర్నీ దులీప్ ట్రోఫీ-2026 కోసం నార్త్ జోన్ తమ జట్టును ప్రకటించింది. ఆగస్టు 23 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో జట్టు సారథ్య బాధ్యతలను జమ్మూ కశ్మీర్‌కు చెందిన 24 ఏళ్ల వికెట్ కీపర్-బ్యాటర్ కన్హయ్య వాధ్వాన్ చేపట్టనుండగా, ఢిల్లీ ఆటగాడు ఆయుష్ బదోని వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.
ఈ జట్టులో టీమిండియా పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కంబోజ్‌లకు చోటు కల్పించారు. ఇటీవల రంజీ ట్రోఫీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జమ్మూ కశ్మీర్ జట్టు నుంచి కమ్రాన్ ఇక్బాల్, అబ్దుల్ సమద్, అబిద్ ముస్తాక్, సునీల్ కుమార్, యుధ్వీర్ సింగ్ వంటి పలువురు ఆటగాళ్లను సెలక్టర్లు ఎంపిక చేశారు. దేశవాళీ క్రికెట్‌లో వారు కనబరిచిన ప్రదర్శనకు దక్కిన గుర్తింపుగా దీనిని పేర్కొనవచ్చు. అయితే, పంజాబ్‌కు చెందిన స్టార్ ఆటగాళ్లు అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రన్ సింగ్‌లకు ఈ జట్టులో చోటు దక్కలేదు. మరోవైపు, టీమిండియా శ్రీలంక పర్యటన నేపథ్యంలో శుభ్‌మన్ గిల్, ఆకిబ్ నబీలు అందుబాటులో లేరని సెలక్షన్ కమిటీ స్పష్టం చేసింది. సీనియర్ ఆటగాడు పరాస్ డోగ్రా (41) పేరును కూడా సెలక్టర్లు పరిగణనలోకి తీసుకోలేదు. కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన కన్హయ్య వాధ్వాన్ తన ఫస్ట్-క్లాస్ కెరీర్‌లో ఇప్పటివరకు 16 మ్యాచ్‌లు ఆడి 883 పరుగులు చేశాడు. అతను 2018-19 సీజన్‌లో కేవలం 17 ఏళ్ల వయసులోనే రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేయడం గమనార్హం.

# భూమిపై అత్యంత శీతల ప్రదేశం ఇదే.. 14 ఏళ్ల రికార్డు బద్దలు!

**అంటార్కిటికాలో మైనస్ 84.1 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రత**

**కాంకోర్డియా పరిశోధన కేంద్రంలో ఈ అరుదైన ఘటన**

**1983లో నమోదైన మైనస్ 89.2 డిగ్రీలే ఇప్పటికీ ప్రపంచ రికార్డు**

**వాతావరణ మార్పుల మధ్య ఇలాంటి తీవ్రతలు సహజమేనంటున్న శాస్త్రవేత్తలు**



భూగోళంపై గత 14 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. అంటార్కిటికాలోని కాంకోర్డియా పరిశోధన కేంద్రంలో 2026 జులై 18 రాత్రి సమయంలో ఉష్ణోగ్రత మైనస్ 84.1 డిగ్రీల సెల్సియస్‌కు (మైనస్ 119.4 ఫారెన్‌హీట్) పడిపోయింది. 2012లో రష్యాకు చెందిన వోస్టోక్ స్టేషన్‌లో మైనస్ 84.2 డిగ్రీలు నమోదైన తర్వాత భూమిపై నమోదైన అత్యంత శీతల ఉష్ణోగ్రత ఇదే కావడం గమనార్హం. ఫ్రాన్స్, ఇటలీ దేశాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కాంకోర్డియా స్టేషన్, అంటార్కిటిక్ పీఠభూమిపై సముద్ర మట్టానికి సుమారు 3,200 మీటర్ల ఎత్తులో ఉంది. ఇక్కడ నెలల తరబడి సూర్యరశ్మి సోకని ధ్రువ రాత్రి, అత్యంత పొడి గాలులు, స్పష్టమైన ఆకాశం ఉండటంతో భూమిపై వేడి అంతరిక్షంలోకి వెళ్లిపోయి ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోతాయి. అయితే, భూమిపై ఇప్పటివరకు నేరుగా కొలిచిన ఉష్ణోగ్రతల్లో అత్యల్ప రికార్డు 1983 జులై 21న వోస్టోక్ స్టేషన్‌లో నమోదైన మైనస్ 89.2 డిగ్రీల సెల్సియస్ (మైనస్ 128.6 ఫారెన్‌హీట్). శాటిలైట్ డేటా ప్రకారం కొన్ని ప్రాంతాల్లో ఉపరితల ఉష్ణోగ్రతలు మైనస్ 98 డిగ్రీల వరకు ఉన్నప్పటికీ, వాటిని అధికారిక గాలి ఉష్ణోగ్రత రికార్డులుగా పరిగణించరు. ఈ ఘటనపై స్టేషన్ లీడర్ గాబ్రియేల్ కరుగాటి స్పందిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నప్పటికీ అంటార్కిటికా వంటి ప్రాంతాల్లో ఇలాంటి తీవ్రమైన వాతావరణ మార్పులు చోటుచేసుకోవడం విరుద్ధమేమీ కాదని స్పష్టం చేశారు. స్థానికంగా ఉండే తీవ్రమైన వాతావరణ పరిస్థితులు, ప్రపంచ సగటు ఉష్ణోగ్రతల పెరుగుదలకు భిన్నంగా ఉండవచ్చని ఆయన వివరించారు. ఇటీవలే అంటార్కిటికాలో కొన్నిచోట్ల అసాధారణంగా అధిక ఉష్ణోగ్రతలు కూడా నమోదైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

## ఆత్మహత్య చేసుకున్న వ్యక్తికి ప్రాణాపాయం లేదు




గూడూరు (సింధూరదర్శిని) 4ఆగస్టు నెల్లూరు జిల్లా; గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సమీపంలో సోమవారం రాత్రి అజయ్ 40 సంవత్సరాలు, వెస్ట్ బెంగాల్, తన వద్ద ఉన్న కత్తితో గొంతు, పొట్ట భాగంలో తనకుతానే గాయపరుచుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది బాధి తుడిని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అంది స్తున్నారు. మెరుగైన చికిత్స కోసం నెల్లూరుకి తరలించారు. ప్రస్తుతానికి ఆ వ్యక్తికి ఎటువంటి ప్రాణాపాయం లేదు అని అతని వివరాలు తెలిసినవారు గూడూరు ఒకటో పట్టణ సీఐను 9490413803 సంప్రదించాలని సూచించారు.

# ఇది నిప్పు కాదు, హరివిల్లూ కాదు..మరి ఏంటి?

**వెస్ట్ వర్జీనియా ఆకాశంలో అగ్నికీలల వలె కనిపించిన 'ఫైర్ రెయిన్‌బో' - శాస్త్రీయంగా 'సర్కమ్ హారిజాంటల్ ఆర్క్' అని పిలిచే అరుదైన దృగ్విషయం**

**మేఘాల్లోని మంచు స్ఫటికాలపై సూర్యరశ్మి పడటంతో ఏర్పడే దృశ్యం - ప్రత్యేక వాతావరణ పరిస్థితులలో మాత్రమే ఇది కనిపిస్తుందని వెల్లడి**



అమెరికాలోని పశ్చిమ వర్జీనియా ఆకాశంలో ఓ అద్భుత దృశ్యం ఆవిష్కృతమై చూపరులను మంత్రముగ్ధులను చేసింది. మేఘాల గుండా ఆకుపచ్చ, నీలం, నారింజ రంగుల్లో అగ్నికీలలు నాట్యం చేస్తున్నాయా అన్నట్లు కనిపించిన ఓ అద్భుత దృశ్యం కట్టిపడేసింది. ఈ దృశ్యాన్ని 'ఫైర్ రెయిన్ బో' అని పిలుస్తున్నారు. దీనికి సంబంధించిన ఓ చిత్రం ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ దృగ్విషయం చూడటానికి అసాధారణంగా ఉన్నప్పటికీ, దీనికి నిప్పుతో గానీ, వర్షం తర్వాత ఏర్పడే హరివిల్లుతో గానీ ఎలాంటి సంబంధం లేదు. శాస్త్రీయంగా దీనిని 'సర్కమ్ హారిజాంటల్ ఆర్క్' అని పిలుస్తారు. 2021లో వెస్ట్ వర్జీనియాలోని నార్త్ ఫోర్క్ పర్వత సమీపంలో ఈ అద్భుత దృశ్యం కెమెరాకు చిక్కింది. అత్యంత ఎత్తులో ఉండే సిర్రస్ మేఘాలలో తేలియాడే లక్షలాది సూక్ష్మ మంచు స్ఫటికాల ద్వారా సూర్యకాంతి ప్రసరించినప్పుడు ఇది ఏర్పడుతుంది. ఆకాశంలో తేలియాడే లెక్కలేనన్ని పట్టకాలు (prisms) లాగా ఈ షడ్భుజి ఆకారపు మంచు స్ఫటికాలు పనిచేసి సూర్యరశ్మిని రంగులుగా విడగొడతాయి. ఈ 'ఫైర్ రెయిన్ బో' ఏర్పడాలంటే వాతావరణంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఒకేసారి నెలకొనాలి. సూర్యుడు హోరైజాన్ (క్షితిజం) నుంచి కనీసం 58 డిగ్రీల ఎత్తులో ఉండాలి. అప్పుడే సరైన కోణంలో సూర్యకాంతి మంచు స్ఫటికాలలోకి ప్రవేశిస్తుంది. దీంతోపాటు ఆకాశంలో పలుచని సిర్రస్ మేఘాలు ఉండాలి. ఈ మేఘాల్లోని షడ్భుజి ఆకారంలో ఉండే మంచు స్ఫటికాలు భూమికి సమాంతరంగా అమరి ఉండాలి. ఈ స్ఫటికాలు ఒకే దిశలో ఉన్నప్పుడే, అవి సమష్టిగా సూర్యరశ్మిని వంచి, అద్భుతమైన రంగుల వర్ణపటంగా భూమిపైకి కనిపించేలా చేస్తాయి.

ఈ పరిస్థితులన్నీ ఒకేసారి జతకూడటం చాలా అరుదు కాబట్టి, సర్కమ్ హారిజాంటల్ ఆర్క్‌ను భూమి వాతావరణంలో అత్యంత అసాధారణమైన దృశ్యాల్లో ఒకటిగా పరిగణిస్తారు. పేరులో 'ఫైర్ రెయిన్ బో' అని ఉన్నా, ఇది నిజమైన హరివిల్లు కాదు. వర్షపు నీటి బిందువుల లోపల సూర్యకాంతి వక్రీభవనం చెందడం వల్ల సాధారణ ఇంద్రధనస్సు ఏర్పడుతుంది. కానీ, ఇది పూర్తిగా మంచు స్ఫటికాలతో ఏర్పడుతుంది. సూర్యరశ్మి, మంచు స్ఫటికాలు, ఎత్తైన మేఘాలు వంటి సాధారణ వాతావరణ అంశాలు కలిసి ప్రకృతిలోని అత్యంత ఉత్కంఠభరితమైన అద్భుతాలలో ఒకదాన్ని ఎలా సృష్టిస్తాయో ఈ దృగ్విషయం తెలియజేస్తుంది.

# మీ ఫోన్‌కు స్పామ్ కాల్స్ వస్తున్నాయా?.. 263 సంస్థలను బ్లాక్‌లిస్ట్ చేసిన కేంద్రం!

**స్పామ్ కాల్స్‌పై కొరడా ఝుళిపించిన కేంద్ర ప్రభుత్వం - ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 1.83 లక్షల సిమ్‌లపై వేటు**

**263 టెలిమార్కెటింగ్ సంస్థలను బ్లాక్‌లిస్ట్ చేసినట్లు వెల్లడి - ఏఐ సాయంతో 2,443 కోట్ల స్పామ్ కాల్స్/ఎస్సెమ్మెస్‌ల గుర్తింపు**

**ఇప్పటికీ 112 కోట్ల మంది వినియోగదారులు డీఎన్డీ నమోదు చేసుకోలేదని వెల్లడి**

దేశవ్యాప్తంగా మొబైల్ వినియోగదారులను వేధిస్తున్న అనవసర వాణిజ్య కాల్స్, సందేశాలపై (యూసీసీ) కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) ఏకంగా 1,83,000 టెలికాం వనరులపై చర్యలు తీసుకున్నట్లు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ నేడు వెల్లడించింది. నిబంధనలు ఉల్లంఘించిన 263 టెలిమార్కెటింగ్ సంస్థలను (సెండర్స్) బ్లాక్‌లిస్ట్‌లో పెట్టినట్లు స్పష్టం చేసింది. ఈ మూడు నెలల కాలంలో దేశంలోని టెలికాం నెట్‌వర్క్‌లో మొత్తం 73,082కోట్ల కాల్స్ చోటుచేసుకోగా, వాటిలో 10.85 లక్షల ఫిర్యాదులు స్పామ్ కాల్స్‌కు సంబంధించి నమోదయ్యాయి. అంటే, ప్రతి పది లక్షల కాల్స్‌కు సగటున 1.5 ఫిర్యాదులు అందినట్లు ప్రభుత్వం పేర్కొంది. మొత్తం ఫిర్యాదుల్లో 89 శాతం 'ట్రాయ్'కు చెందిన డీఎన్డీ (డీఎన్‌డీ) యాప్ ద్వారానే వచ్చినట్లు తెలిపింది. స్పామ్ కాల్స్‌ను అరికట్టేందుకు బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగా అవుట్‌గోయింగ్ కాల్స్ నిలిపివేయడం, సిమ్ కార్డులను దీర్ఘకాలికంగా డిస్‌కనెక్ట్ చేయడం, అన్ని ఆపరేటర్ల నెట్‌వర్క్‌లలో సెండర్లను బ్లాక్‌లిస్ట్ చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నామని మంత్రిత్వ శాఖ వివరించింది.



టెక్నాలజీ సాయంతో కూడా స్పామ్ కాల్స్‌కు కళ్లెం వేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏఐ ఆధారిత వ్యవస్థ ద్వారా సుమారు 2,443 కోట్ల అనుమానిత స్పామ్ కాల్స్, ఎస్సెమ్మెస్‌లను గుర్తించినట్లు వెల్లడించింది. దీనివల్ల వినియోగదారులు అప్రమత్తమై, ఆ కాల్స్‌ను తిరస్కరించడానికి లేదా జాగ్రత్తగా స్వీకరించడానికి అవకాశం కలిగింది. అంతేగాక అనుమానిత సెండర్లకు కేవలం వారం రోజుల్లోనే 2.43 లక్షల హెచ్చరిక నోటిఫికేషన్లు జారీ చేసినట్లు పేర్కొంది.
వినియోగదారులు తమకు అనవసర ప్రచార కాల్స్, సందేశాలు రాకుండా ఉండేందుకు డీఎన్డీ (ఐశీ చీశీ ఐఅర్‌బతీఎ) సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచించింది. ట్రాయ్ డీఎన్డీ యాప్, టెలికాం సర్వీస్ ప్రొవైడర్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా, లేదా 1909 నంబర్‌కు కాల్ చేసి గానీ, ఎస్సెమ్మెస్ పంపి గానీ డీఎన్డీ ప్రాధాన్యతలను నమోదు చేసుకోవచ్చు. అయితే, ఇప్పటికీ దేశంలో 112 కోట్ల మందికి పైగా సబ్‌స్క్రైబర్లు డీఎన్డీ కోసం నమోదు చేసుకోలేదని, దీంతో వారికి రిజిస్టర్డ్ టెలిమార్కెటర్ల నుంచి వాణిజ్య సందేశాలు వస్తున్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. డీఎన్డీ నమోదు చేసుకున్న వారి ఫోన్లకు 148 కోట్ల ప్రచార కాల్స్, 730 కోట్ల ప్రచార ఎస్సెమ్మెస్‌లు రాకుండా విజయవంతంగా అడ్డుకున్నట్లు వివరించింది.
వినియోగదారుల సౌలభ్యం కోసం ప్రచార కాల్స్‌కు 140 సిరీస్‌ను, బ్యాంకింగ్, ఫైనాన్స్, ప్రభుత్వ సేవల వంటి లావాదేవీల కాల్స్‌కు 1600 సిరీస్‌ను ట్రాయ్ ప్రత్యేకంగా కేటాయించిన విషయాన్ని గుర్తు చేసింది. ఈ నంబర్ల ద్వారా కాల్స్ వస్తే వాటిని సులభంగా గుర్తించే వీలుంటుంది.

# అక్కడకు హరీశ్‌రావు ఎందుకు వెళ్లారు?

## మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు

**బీఆర్‌ఎస్‌కు క్షుద్రపూజలు చేయడం అలవాటని టీపీసీసీ చీఫ్ ఆరోపణ- మాజీ మంత్రి హరీశ్ రావు ఆలయాల పర్యటనలపై ప్రశ్నలు**

**జూన్ 2, జులై 23 తేదీల్లో హరీశ్ ఎక్కడున్నారో చెప్పాలని డిమాండ్ - పదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ రాష్ట్రాన్ని పట్టించుకోలేదన్న మహేష్ గౌడ్**

**తెలంగాణ ప్రజలకు ఆ పార్టీ క్షమాపణ చెప్పాలని వ్యాఖ్య**

హైదరాబాద్, సింధూరదర్శిని:బీఆర్‌ఎస్ పార్టీకి క్షుద్రపూజలు చేయడం ఒక అలవాటుగా మారిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీశ్ రావు ఇటీవల కొన్ని ఆలయాలను సందర్శించడంపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేశ్ గౌడ్ మాట్లాడారు. జూన్ 2న తిరుచ్చి, జులై 23న శివమొగ్గకు హరీశ్ రావు ఎందుకు వెళ్లారని ఆయన నిలదీశారు. ఆయా తేదీల్లో హరీశ్ రావు ఎక్కడ ఉన్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలకు సంబంధించి తన వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని మహేశ్ గౌడ్ వెల్లడించారు. పదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ తెలంగాణకు చేసిందేమీ లేదని, అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.




ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజల నమ్మకాన్ని బీఆర్‌ఎస్ పూర్తిగా కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. చేసిన తప్పులకు గాను బీఆర్‌ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# సినిమా న్యూస్

## ‘ఉయిర్’ (జియో హాట్ స్టార్) మూవీ రివ్యూ!



మలయాళం నుంచి ఒక ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ వస్తుందంటే, ఆడియన్స్ ఎంతో ఆసక్తిని చూపిస్తూ ఉంటారు. అలాంటి ప్రేక్షకులలో మరింత కుతూహలాన్ని రేకెత్తించిన సినిమా ‘ఉయిర్’. జూన్ 26వ తేదీన థియేటర్లలో ఈ సినిమా విడుదలైంది. రోషన్ మాథ్యూ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమాకి, పద్మకుమార్ దర్శకత్వం వహించాడు. అలాంటి ఈ సినిమా ఈ రోజు (ఆగస్టు 4) నుంచి ‘జియో హాట్ స్టార్’లో స్ట్రీమింగ్ అవుతోంది. మలయాళంతో పాటు తెలుగు .. తమిళ .. కన్నడ .. హిందీ భాషల్లో అందుబాటులోకి వచ్చింది.

‘కన్నూర్’ జిల్లా పరిధిలోని ‘ధర్మడం’ పోలీస్ స్టేషన్ కి ప్రొబేషనరీ పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ గా అజీబ్ ( రోషన్ మాథ్యూ) బాధ్యతలు చేపడతాడు. అతని పైఅధికారిగా ‘నందకుమార్’ ఉండగా,సహచరులుగా ‘జాయ్’.. మోహన్ .. మధు ఉంటారు. అక్కడికి సమీపంలోని ‘కొడువల్లి’ విలేజ్ లో ఒక బావిలో స్త్రీ డెడ్ బాడీ ఉందనే సమాచారం అందుతుంది. దాంతో అజీబ్ బృందం అక్కడికి చేరుకుంటుంది. పాడుబడిన బావిలో నుంచి ఆ డెడ్ బాడీని బయటికి తీయిస్తారు. ఆమె చనిపోయి కొన్ని రోజులు అయ్యుంటుందని భావిస్తారు.

ఆ యువతి పేరు ‘శోభ’ అనీ, ఆమెకి ఇద్దరు పిల్లలు ఉన్నారని అజీబ్ తెలుసుకుంటాడు. ఆమె చేతిపై ‘రాజు’ అనే పచ్చబొట్టు ఉంటుంది. అది ఆమె భర్త పేరు అనే విషయం కూడా అజీబ్ ఇన్వెస్టిగేషన్ లో తేలుతుంది. ఆ ఇంట్లో వాళ్లకి శోభ ఫ్యామిలీ ఫొటో దొరుకుతుంది. ఆ ఫొటో ఆధారంగా వాళ్లు రాజును గుర్తుపడతారు. అతని కోసం గాలించి పట్టుకుంటారు. తన భార్య తన స్నేహితుడితో అక్రమ సంబంధం పెట్టుకుందనీ, అది భరించలేక తాను పిల్లలను తీసుకుని వెళ్లిపోయానని ‘రాజు’ చెబుతాడు. ఆ తరువాత ఏం జరిగిందనేది తనకి తెలియదని అంటాడు.

శోభతో కొంతకాలంగా తనకి ఎలాంటి సంబంధం లేదని పోలీసులతో రాజు తేల్చి చెబుతాడు. శవాన్ని తీసుకు వెళ్లనని అతను చెప్పడంతో, పంపించివేస్తారు. ఆత్మహత్యగా భావించి శోభ అంత్యక్రియలు పూర్తి చేస్తారు. ఆ తరువాత శోభ బంధువులు కొందరు స్టేషన్ కి వస్తారు. రాజుతో చెప్పిన తరువాతనే శోభ అంత్యక్రియలు పూర్తి చేశామని అజీబ్ వాళ్లతో చెబుతాడు. ఆ సమయంలో ఆ ఫొటో చూసినవాళ్లు, ఆ ఫొటోలో ఉన్నది రాజు కాదనీ .. అతని పేరు ‘భువనేశ్’ అని చెబుతారు. అతను ఆమె భర్త కాదని అంటారు.

రాజు పేరుతో భువనేశ్ తమని తప్పుదారి పట్టించాడనే విషయం అజీబ్ కి అర్థమవుతుంది. ఇది ఆత్మహత్య కాదు .. హత్య అనే విషయం స్పష్టమవుతుంది. భువనేశ్ ఎక్కడ ఉన్నా 24 గంటలలో పట్టుకోవాలని పైఅధికారులు అజీబ్ ను ఆదేశిస్తారు. అప్పుడు అతను ఏం చేస్తాడు? భువనేశ్ ను అతను పట్టుకోగలుగుతాడా? శోభ మరణానికి భువనేశ్ కారకుడా ? ఆమె భర్త - పిల్లలు ఏమయ్యారు? అనే ఆసక్తికరమైన అంశాలను కలుపుకుంటూ సాగే కథ ఇది.

పోలీస్ అధికారులకు తమ కెరియర్లో కొన్ని చిత్రమైన కేసులు ఎదురవుతూ ఉంటాయి. అలా ఒక పోలీస్ ఆఫీసర్ కి తన కెరియర్లో ఎదురైన కేసు ఇది. యథార్థ సంఘటన ఆధారంగా రూపొందిన సినిమా ఇది. అందువలన దర్శకుడు సహజత్వానికి దగ్గరగా ఈ సినిమాను నడిపించడానికి తనవంతు ప్రయత్నం చేశాడు. పాడుబడిన ఒక బావిలో నుంచి ఒక మహిళ శవం బయటపడుతుంది. ఆమె ఎవరు? ఎలా చనిపోయింది? అనే ఇన్వెస్టిగేషన్ తో ఈ కథ మొదలవుతుంది.

కొన్ని కేసులు పోలీసులకు సవాళ్లు విసురుతుంటాయి. జరిగింది హత్యనా? ఆత్మహత్యనా? అనేది కొన్ని సందర్భాలలో వాళ్లు తేల్చుకోలేని పరిస్థితి తలెత్తుతూ ఉంటుంది. అలా ఆత్మహత్య అనుకుని ఒక బాడీకి అంత్య క్రియలు జరిపించిన తరువాత, అది హత్య అని తెలిస్తే ఎలా ఉంటుంది? అప్పుడు ఆ పోలీస్ ఆఫీసర్ ఏం చేస్తాడు? ఎలాంటి అవాంతరాలను దాటుకుంటూ వెళతాడు? అనే అంశం చుట్టూ దర్శకుడు ఈ కథను పరిగెత్తించిన తీరు ఆకట్టుకుంటుంది. హత్య జరిగిన తీరు .. దారితీసిన పరిస్థితులు .. అందుకు సంబంధించిన ఆధారాలను అజీబ్ సేకరించిన విధానం ఆడియన్స్ లో ఉత్కంఠను రేకెత్తిస్తుంది. హీరో ఈ కేసును పర్సనల్ గా తీసుకోవడానికి ఒక కారణం ఉంటుంది. అందుకు సంబంధించిన ఫ్లాష్ బ్యాక్ కూడా ఎమోషనల్ గా కనెక్ట్ అవుతుంది. మొదటి నుంచి చివరివరకూ కూడా, నెక్స్ట్ ఏం జరుగనుందా? అనే ఒక ఆత్రుతను కలిగిస్తూ వెళుతుంది.

యథార్థ సంఘటన కావడం వలన, సహజత్వం దెబ్బతినకుండా చూసుకోవడంలో దర్శకుడు మంచి మార్కులు కొట్టేశాడు. ప్రతి పాత్రను మలిచిన తీరు .. ప్రతి సన్నివేశాన్ని ఆవిష్కరించిన విధానం గొప్పగా అనిపిస్తాయి. అటు క్రైమ్ కి సంబంధించిన ఎపిసోడ్స్ గానీ .. ఇటు ఇన్వెస్టిగేషన్ కి సంబంధించిన ఎపిసోడ్స్ గానీ చాలా ఇంట్రెస్టింగ్ గా సాగుతాయి. అజయ్ డేవిడ్ ఫొటోగ్రఫీ .. మణికందన్ అయ్యప్ప నేపథ్య సంగీతం .. రంజన్ అబ్రహం ఎడిటింగ్ నీట్ గా అనిపిస్తాయి.

కథ.. కథనం .. పాత్రలను నడిపించిన విధానం .. లొకేషన్స్ ఈ సినిమాను మరింత బలంగా మారుస్తాయి. ముఖ్యంగా అనవసరమైన హడావిడి .. హంగామా లేకుండా, సహజత్వానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు వెళ్లిన తీరు మెప్పిస్తుంది. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ జోనర్ కి సంబంధించిన కంటెంట్ ను ఇష్టపడేవారిని ఈ సినిమా థ్రిల్ చేస్తుందని చెప్పచ్చు.

**సినిమా వివరాలు**

సినిమా పేరు: ఉయిర్
విడుదల తేదీ: 2026-08-04
తారాగణం: రోషన్ మాథ్యూ, బైజు సంతోష్, శృతి మీనన్, వినీత్ తటిల్ డేవిడ్, సయామి ఖేర్
దర్శకుడు: ఎం పద్మకుమార్
సంగీతం: మణికందన్ అయ్యప్ప
బ్యానర్: ప్రతిజ్ఞ సినిమాస్
సమీక్ష: పెద్దింటి
ఉయిర్ రేటింగ్: 5కి 3.00

## పోలీస్ సినిమాలకు కొత్త నిర్వచనం ఇవ్వనున్న స్పిరిట్.. నిర్మాత

సందీప్ రెడ్డి వంగా సినిమాల గురించి మాట్లాడేటప్పుడు ఎక్కువగా డిస్కషన్స్ లోకి వచ్చేది ఆయన కథ చెప్పే తీరు. జానర్ ఏదైనా సరే, దానికి తనదైన ఇంటెన్సిటీ, ఎమోషనల్ లేయర్లు, క్యారెక్టర్ డ్రివెన్ నెరేటివ్ జోడించి కొత్త అనుభూతిగా మార్చడం ఆయన స్టైల్. ఇప్పుడదే డిస్కషన్ ప్రభాస్ నటిస్తున్న స్పిరిట్ సినిమా చుట్టూ మొదలైంది. సినిమా నిర్మాత భూషణ్ కుమార్ చేసిన తాజా కామెంట్స్ ఈ సినిమాపై అంచనాలను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లాయి. తాను ఇప్పటికే స్పిరిట్ మూవీలోని కొన్ని సీన్స్ చూశానని, అవి ఫ్యాబులెస్ గా ఉన్నాయని చెప్పడం గమనార్హం. అంతేకాదు, ఇదొక కాప్ స్టోరీ అయినప్పటికీ ఆడియన్స్ ఇప్పటివరకు చూడని విధంగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. సాధారణంగా షూటింగ్ మధ్యలో నిర్మాతలు ఇలాంటి కామెంట్స్ చేయడం చాలా అరుదు. అందుకే ఈ కామెంట్స్‌ను కేవలం ప్రమోషనల్ బిల్డప్‌గా కాకుండా, సినిమాపై తనకున్న కాన్ఫిడెన్స్‌గా కూడా చూస్తున్నారు. ఇక సందీప్ రెడ్డి వంగా కెరీర్‌ను పరిశీలిస్తే, ఆయన ప్రతి సినిమాలోనూ జానర్‌ను తనదైన విధంగా రీడిఫైన్ చేసినట్లు కనిపిస్తుంది. అర్జున్ రెడ్డిలో ప్రేమకథను రా ఎమోషన్స్‌తో చూపించారు. కబీర్ సింగ్ లో రీమేక్ అయినప్పటికీ కథన శైలిని మరింత కమర్షియల్‌గా విస్తరించారు. ఇక యానిమల్‌లో ఫ్యామిలీ డ్రామా, క్రైమ్, సైకాలజికల్ కాన్ఫ్లిక్ట్‌లను కలిపి ఒక కొత్త ఫార్మాట్‌ను సృష్టించారు. ఇప్పుడు స్పిరిట్ తో పోలీస్ డ్రామాను కూడా అదే స్థాయిలో రీఇన్వెంట్ చేసే ప్రయత్నం చేస్తున్నారనే సంకేతాలు కనిపిస్తున్నాయి. నిర్మాత చెప్పిన దాని ప్రకారం, ఇది కేవలం యాక్షన్ సీక్వెన్సులు లేదా స్టైలిష్ మేకింగ్ గురించే కాకుండా, ఒక పోలీస్ క్యారెక్టర్‌ను పూర్తిగా భిన్నమైన మానసిక, ఎమోషనల్ యాంగిల్ లో చూపించే అవకాశం ఉందనే డిస్కషన్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. మరోవైపు, షూటింగ్ దశలోనే వచ్చిన ఈ పాజిటివ్ ఇన్‌సైడ్ రియాక్షన్ స్పిరిట్ కు తొలి స్ట్రాంగ్ సిగ్నల్‌గా భావిస్తున్నారు. ప్రభాస్ స్టార్ ఇమేజ్, వంగా డైరెక్షన్, పాన్ ఇండియా స్కేల్ ఇప్పటికే సినిమాపై భారీ అంచనాల్ని పెంచాయి. ఇప్పుడు నిర్మాత స్థాయిలో వచ్చిన ఈ కాన్ఫిడెంట్ కామెంట్స్ ఆ అంచనాలను మరింత పెంచాయి. మరి స్పిరిట్ నిజంగా పోలీస్ డ్రామాకు కొత్త నిర్వచనం ఇస్తుందా? అనే ప్రశ్నకు సమాధానం తెలియాలంటే రిలీజ్ వరకు ఆగాల్సిందే.



## సూర్య మనసు దోచుకున్న తెలుగు సినిమా ఇదే..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య తనకు అత్యంత ప్రభావం చూపిన సినిమాల గురించి మాట్లాడిన సందర్భంలో తెలుగు సినిమా ప్రస్తావన రావడం సౌత్ ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ఆసక్తికరమైన డిస్కషన్ కు దారితీసింది. ముఖ్యంగా రాజమౌళి రూపొందించిన ఈగ సినిమాను ఆయన ప్రత్యేకంగా గుర్తుచేసుకోవడం, ఒక స్టార్ హీరో మరో ఇండస్ట్రీ సినిమాను ఓపెన్ గా ప్రశంసించడం ఎంత ప్రాధాన్యం కలిగి ఉందనే ప్రశ్నను మళ్లీ ముందుకు తీసుకొచ్చింది. ఒకప్పుడు తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ సినీ ఇండస్ట్రీలు ప్రధానంగా తమ తమ మార్కెట్లకే పరిమితమయ్యేవి. కానీ గత దశాబ్దంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఒక భాషలో వచ్చిన సినిమా మరో భాష ప్రేక్షకులను మాత్రమే కాదు, ఆ ఇండస్ట్రీలోని ప్రముఖ నటులు, డైరెక్టర్లను కూడా ప్రభావితం చేసే స్థాయికి చేరుకుంది. అలాంటి మార్పుకు ఈగ వంటి ఎక్స్‌పెరిమెంటల్ ఫిల్మ్స్ మైల్ స్టోన్స్‌గా భావించబడుతున్నాయి. సాధారణంగా స్టార్ హీరోలు ఇంటర్వ్యూల్లో తమ సినిమాల ప్రమోషన్స్‌పైనే ఎక్కువగా మాట్లాడుతుంటారు. అయితే మరో ఇండస్ట్రీకి చెందిన సినిమాను ప్రస్తావిస్తూ దాని క్రియేటివిటీ, స్క్రీన్ ప్లే, మేకింగ్ గురించి ప్రశంసించడం ఇండస్ట్రీలో ఆరోగ్యకరమైన పోటీ వాతావరణానికి సంకేతంగా కనిపిస్తోంది. ఇది కేవలం మర్యాదపూర్వక వ్యాఖ్యగా కాకుండా, మంచి కథ ఎక్కడి నుంచైనా రావొచ్చనే అంగీకారంగా కూడా చూడవచ్చు.

ఈ ధోరణి ప్రేక్షకుల దృష్టికోణాన్ని కూడా మార్చుతోంది. ఇప్పుడు ఫ్యాన్స్ కూడా హీరోల మధ్య పోటీ కంటే, మంచి సినిమాల మధ్య పోలికలను ఎక్కువగా డిస్కస్ చేస్తున్నారు. సోషల్ మీడియా, పాన్ ఇండియా రిలీజ్‌లు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల విస్తరణ కారణంగా భాషల మధ్య ఉన్న గోడలు గణనీయంగా తగ్గిపోయాయి. ఒక తమిళ స్టార్ తెలుగు సినిమాను మెచ్చుకోవడం, తెలుగు ఆడియన్స్ దాన్ని స్వాగతించడం ఈ మార్పుకు నిదర్శనం. ఇలాంటి ప్రశంసలు ఫ్యూచర్ లో మరిన్ని క్రాస్ ఇండస్ట్రీ కోఆర్డినేషన్స్ కు కూడా దారితీయొచ్చు. యాక్టర్లు, డైరెక్టర్లు, టెక్నికల్ టీమ్ భాషలకతీతంగా కలిసి పనిచేసే అవకాశాలు పెరుగుతున్నాయి. పాన్ ఇండియా సినిమా ఇప్పుడు కేవలం మార్కెటింగ్ మాత్రమే కాదు, పరస్పర గౌరవం, సృజనాత్మక మార్పిడి, కథలకు సరిహద్దులు లేవనే భావనకు ప్రతీకగా మారుతోంది. అందుకే ఒక స్టార్ హీరో మరో ఇండస్ట్రీ సినిమాను బహిరంగంగా మెచ్చుకోవడం అనేది వ్యక్తిగత అభిరుచిని వెల్లడించడం మాత్రమే కాకుండా భారతీయ సినిమా మరింత సమగ్రంగా, పరస్పర ప్రభావంతో ముందుకు సాగుతోందనే సంకేతంగా కూడా భావించవచ్చు.

## రిలీజ్ ముందే పైరసీలో లీకైనా కలెక్షన్లు కుమ్మేసిన టాప్-5 సినిమాలు



భారతీయ చలనచిత్ర పరిశ్రమకు పైరసీ అనేది ఎప్పటి నుంచో పెను శాపంగా మారింది. భారీ బడ్జెట్‌తో ఎంతోమంది శ్రమతో నిర్మించిన సినిమాలు విడుదల కాకుండానే లేదా మొదటి రోజే ఆన్‌లైన్‌లో లీక్ అవ్వడం నిర్మాతలకు పెద్ద దిగ్భ్రాంతిని కలిగిస్తుంటుంది. అయితే ఊహించని రీతిలో పైరసీ బారిన పడి విడుదలకు ముందే లీక్ అయినప్పటికీ.. ప్రేక్షకుల ఆదరణతో థియేటర్లలో బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసి వందల కోట్ల వసూళ్లు సాధించిన చిత్రాలు కూడా ఉన్నాయి. కంటెంట్ బలంగా ఉంటే పైరసీ భూతాన్ని సైతం ఎదిరించి థియేటర్లలో అద్భుతాలు సృష్టించవచ్చని ఈ సినిమాలు నిరూపించాయి. ాశ్రీంశీ =ఘుస - సూర్య కామెంట్స్ తో స్టార్ సినిమాల ప్లానింగ్‌పై కొత్త చర్చ ఈ జాబితాలో మొదటిగా చెప్పుకోవాల్సింది పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ‘అత్తారింటికి దారేది’ (2013). ఈ సినిమా విడుదల కాకముందే సగానికి పైగా నిడివి ఉన్న హెచ్‌డీ ప్రింట్ ఆన్‌లైన్‌లో లీక్ అయి నిర్మాతకు గుండె నొప్పిని, టాలీవుడ్ కి బిగ్ షాక్ ని ఇచ్చింది. అయితే దేవిశ్రీ ప్రసాద్ సంగీతం, త్రివిక్రమ్ మాటలు.. పవన్ కళ్యాణ్ మేనరిజమ్‌ను థియేటర్‌లోనే అనుభవించాలని అభిమానులు, సినీ ప్రియులు పెద్ద ఎత్తున థియేటర్లకు తరలివచ్చారు. ఫలితంగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 130 కోట్లకు పైగా గ్రాస్ సాధించి అప్పట్లో ఆల్-టైమ్ ఇండస్ట్రీ హిట్ రికార్డును నెలకొల్పింది. అదేవిధంగా విజయ్ దేవరకొండ హీరోగా నటించిన హారర్ కామెడీ చిత్రం ‘ట్యాక్సీ వాలా’ (2018) కూడా విడుదలకు కొన్ని రోజుల ముందే ఎడిట్ చేయని వెర్షన్ లీక్ అయి పెద్ద సంచలనం సృష్టించింది. కానీ నాణ్యమైన మేకింగ్, రాహుల్ సాంకృత్యన్ వినూత్నమైన కథనం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పైరసీ వేధింపులను తట్టుకుని థియేటర్లలో అడుగుపెట్టిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఫుల్ రన్ లో రూ. 40 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను (రూ. 25 కోట్లకు పైగా షేర్) రాబట్టి భారీ బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. సినిమా పైరసీకి గురై తీవ్ర ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నా.. ఏకంగా ప్రపంచవ్యాప్తంగా రూ. 300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మార్కును దాటి బాక్సాఫీస్ వద్ద రికార్డు సృష్టించింది. కేరళ బాక్సాఫీస్ వద్ద కూడా సూర్య నటించిన ‘కరుప్పు’ కలెక్షన్ల రికార్డులను దాటేసి అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ చిత్రంగా నిలిచింది. పదుల సంఖ్యలో నెగెటివ్ టాక్‌లు, లీక్‌లు ఉన్నా.. విజయ్ స్టార్‌డమ్, కథలోని రాజకీయ ప్రాముఖ్యత ఈ స్థాయి కలెక్షన్లను సాధ్యం చేశాయి. ఇతర భాషల సినిమాల విషయానికొస్తే.. బహుభాషా చిత్రం ‘గ్రేట్ గ్రాండ్ మస్తి’ కరణ్ జోహార్ నిర్మించిన బాలీవుడ్ చిత్రం ‘ఉడ్తా పంజాబ్’ కూడా విడుదలకు ముందే హెచ్‌డీ ప్రింట్లు లీక్ అయి తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. అయితే ‘ఉడ్తా పంజాబ్’ విమర్శకుల ప్రశంసలతో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. అలాగే హాలీవుడ్‌లో ‘ది ఎక్స్‌పెండబుల్స్ 3’ వంటి చిత్రాలు రిలీజ్‌కు కొన్ని వారాల ముందే లీక్ అయినా.. థియేటర్లలో భారీ ఓపెనింగ్స్ సాధించాయి. ఎంతటి టెక్నికల్ అడ్డంకులు వచ్చినా మంచి కంటెంట్, థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమాలను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారనడానికి ఈ విజయాలే నిదర్శనం.

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662